మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

మంగళవారం 18 ఫిబ్రవరి 2025 పేజీలు 8

- ఐనాపూర్‌లో సమయపాలన పాటించని హెచ్ఎం
- నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న హెచ్ఎం
- దాదాపు పది గంటలవుతున్న పాఠశాలకు రానిపంతులు

# ఇష్టా రాజ్యాంగ విధుల నిర్వహణ

**కృష్ణ** మండల వ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఎప్పటికప్పుడు దిశా నిర్దేశం చేయాల్సిన అధికారులు, కనీసం మండల విద్యాధికారి, మండల అధికారులు అటు వైపు చూసే నాధుడే లేనట్టుగా ఉపాధ్యాయులు విధులు పట్ల ఇష్టం వచ్చిన రీతిగా వ్యవహరిస్తున్నారని మండలంలో అరోపణలు అనేకం వినిపిస్తున్నాయి. ముఖ్యంగా కర్ణాటక సరిహద్దు మూలాన ఉన్న ప్రభుత్వ పాఠశాలలు నిర్లక్ష్యం నీడన కొనసాగుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు సమయం దొరికితే చాలు, ఏదో ఒక కారణంతో తమ విధులకు డుమ్మాలు కొడుతు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విద్యార్థులు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. స్థానికంగా ఉండాల్సిన ఉపాధ్యాయులు ఇతర ప్రదేశాల నుంచి రావడంతో సమయానికి పాఠశాలలో ప్రార్ధనకు కూడా హాజరు కాక, విద్యార్థులకు పాఠాలు చెప్పుడు దేవుడెరుగు అన్నట్లు పరిస్థితులు నెలకొంటున్నాయి.

**– కృష్ణ మేజర్‌న్యూస్**



హెచ్ ఎం, కాలి కుర్చీతో దర్శనం

మండల పరిధిలోని అయినాపూర్‌లోని తెలుగు, కన్నడ ప్రాథమిక పాఠశాలలో మొత్తం 33 మంది విద్యార్థులు ఉన్నారు. ఇక్కడ ఒక్కరూ ప్రధానోపాధ్యాయులుగా, మరొకరు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ విద్యార్థులకు బోధన అందిస్తున్నారు. సోమవారం దాదాపు 10 గంటలు అవుతున్నా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాఠశాలకు రాలేదు. విద్యార్థిలే ఉపాధ్యాయులుగా మారి సదురు విద్యార్థులకు ప్రార్థన చెయిస్తున్నారు. తరగతిలో పాఠాలు చదివిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న సూర్య దినపత్రిక పాఠశాలను సందర్శించి విద్యార్థులను వివరాలు ఆరా తీయగా టీచర్లు రోజు ఆలస్యంగా వస్తారు. మెడమే ప్రార్థన చెసుకొమన్నారని విద్యార్థులు చెబుతున్నారు. మేము అన్ని పనులు చేస్తామంటూ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని సందర్భాల్లో మా క్లాస్ రూమును, పాఠశాల గ్రౌండ్ ను మేము చీపురుతో ఊడ్చుకుంటామన్ని విద్యార్థులు చెబుతున్నారు. ఈ విషయం పై పాఠశాల హెచ్ ఎంను మేజర్ న్యూస్ వివరణ కోరగా నేను ప్రయాణించే బండి పంచర్ అయిందని, ఒక టీచర్ కు ప్రార్థన చేయ మని చెప్పాను ఆ టీచర్ ప్రార్థన చేయించిందని కుంటి సాకులు చెబుతూ



విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి సదురు విద్యార్థులకు ప్రార్థన చెయిస్తున్న దృశ్యం

మండల విద్యాధికారి నిజాముద్దీన్‌ని వివరణ కోరగా ప్రధానోపాధ్యాయులు పాఠశాలకు ఆలస్యంగా రావడం వాస్తవమే, ఇకపై పాఠశాలకు విధిగా సమయ పాలన పాటించేలా, ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

2లో



విద్యార్థులు పాఠశాల గ్రౌండ్‌ను ఊడుస్తున్న దృశ్యం (ఫైల్ పోటో)

# ప్రజావాణి పెండింగ్ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి




**పాలమూరు మేజర్ న్యూస్ :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత నిస్తూ పెండింగ్ లో ఉన్న అర్జీలను త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ విజయేందిర బోయి అధికారులకు సూచించారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 76 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ విజయేందిర బోయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ప్రజావాణి సైట్ లో వివరాలను నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు మండలంలో ఎంపిక చేసిన గ్రామంలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు ఎం.పి.డి.ఓ లాగిన్ నుండి జిల్లా కలెక్టర్ లాగిన్ కు పుష్ చేయాలని,జిల్లా ఇన్చార్జి మంత్రి ఆమోదంతో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి గ్రౌండింగ్‌కు చర్యలు తీసుకోవాలన్నారు. మిగతా గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల అర్హులైన లబ్ధిదారులను పరిశీలన పూర్తిచేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రతి మండలంలో పరిశ్రమల శాఖ,బ్యాంక్‌ల ద్వారా రుణం అందించి ఇటుకలు తయారీ, సెంట్రింగ్ యూనిట్, యూనిట్‌లు ఏర్పాటుకు డి.అర్.డి.ఓ, మెప్మా స్వయం సహాయక సంఘాల మహిళలు, యువజన గ్రూప్ అనుసంధానం చేసేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్.సి.,ఎస్. టి.,బిసి., మైనార్టీ సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కె.జి.బి.వి లు మండల ప్రత్యేక అధికారులు తనిఖీలు నిర్వహించి పర్యవేక్షణ కొనసాగించాలన్నారు.అదే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం నాణ్యత తనిఖీ లు నిర్వహించాలన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లో అన్ని కార్యాలయాల ఉద్యోగులు బయో మెట్రిక్ హాజరు తప్పని సరి అన్నారు. అనుమతి లేకుండా గైర్హాజరు అయిన వారిపై,ఆలస్యంగా వచ్చిన హాజరు ను సమావేశం లో సమీక్షించి అటువంటి ఉద్యోగుల పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## సూర్య కథనానికి స్పందన

# మున్సిపల్ స్థలంలో ప్లాట్ల రాళ్ల తొలగింపు

**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని విద్యానగర్ కాలనీలో సర్వే నెంబర్ 54 /ఏ అఖిల బేగం వెంచర్ లో మున్సిపాలిటీకి చెందిన 1400 గజాల స్థలాన్ని ఓ మాజీ కౌన్సిలర్ భర్త, బిఆర్ఎస్ నేత ఆక్రమించుకున్న విషయాన్ని సోమవారం సూర్య దినపత్రికలో "మున్సిపల్ స్థలంపై మున్సిపల్ అధికారుల వాటెంత"అనే కథనం రావడంతో స్పందించిన మన్సిపల్ కమిషనర్ టౌన్ ప్లానింగ్ సిబ్బందికి ఆదేశాలు ఇవ్వడంతో డోజర్ సహాయంతో ప్లాట్ల రాళ్లను తొలగించారు. మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది విజయ సింగ్, శ్రీకాంత్, రామ్ సగర్ తదితరులు ఉన్నారు.

- మున్సిపల్ స్థలం చుట్టూ కంచే ఏర్పాటు చేయాలి. కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని విద్యానగర్ కాలనీలో సర్వేనెంబర్ 54/ఏ లో గల 1400 గజాల మున్సిపల్ స్థలం చుట్టూ కంచె తో పాటు సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు. కల్వకుర్తి నడి ఒడ్డున ఉన్న కోట్లు విలువ చేసే ఈ మున్సిపల్ స్థలానికి శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు, ప్రజల అవసరాలకు అనుగుణంగా పార్కు, వ్యాయామ పరికరాలు ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు, ప్లాట్ల రాళ్లు తొలగించిన మున్సిపల్ స్థలాన్ని గాలికి వదిలేయకుండా మున్సిపల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి కంచె, సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని ప్రజలు పేర్కొంటున్నారు, పట్టణంలోని మున్సిపల్ స్థలాలను ఎవరైనా కబ్జా చేయాలని చూస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజల కోరిక మేరకు అధికారులు ఏ విధంగా చర్యలు తీసుకుంటారో వేచి చూద్దాం.



# కులగణన చేపట్టిన దమ్మున్న నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి

## - వివరాలు ఇవ్వనివారు రీసర్వేలో అందించాలి - మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి



మక్తల్ మేజర్ న్యూస్ జాతీయ కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ సూచనల మేరకు ఆయన ఆదేశాలతో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో గతంలో కేవలం ఆలోచన చేసేందుకు సైతం సాహసించని స్థాయిలో కులగణన సర్వే నిర్ణయం తీసుకొని రాష్ట్రవ్యాప్తంగా 50 రోజులపాటు దాదాపు లక్షకు మందికి పైగా ఎన్యుమరేటర్లు పాల్గొని 150 కుటుంబాలకు ఒక యూనిట్ గా తీసుకొని కులగణన సర్వేను నిర్వహించి విజయవంతంగా పూర్తి చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కుతుందని మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి తెలిపారు. సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 3 కోట్ల 54 లక్షల జనాభా... 1 కోటి 15 లక్షల 17 వేల 457 కుటుంబాలు ఉండగా.. 1 కోటి 12 లక్షల 15 వేల 134 కుటుంబాల సర్వే పూర్తి చేశారని... కేవలం 3 లక్షల కుటుంబాల సర్వే మిగిలి ఉందని తెలిపారు. దాదాపు 96 శాతం సర్వే పూర్తి కాగా... మిగతా కుటుంబాలు అందుబాటులో లేక పోవడం, ఇతర కారణాల వల్ల సర్వేకు వివరాలు అందించలేదని తెలిపారు. అలాంటి కుటుంబాల కోసమే కులగణన సర్వేను మరోసారి నిర్వహించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని.. ఆ కుటుంబాలు తాజాగా జరుగుతున్న సర్వేలో వివరాలు అందించాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి అగ్రకులానికి చెందిన వ్యక్తి అయిన ఎలాంటి బేషజాలకు పోకుండా రాష్ట్రంలో పూర్తిస్థాయిలో కులగణన సర్వే చేపట్టి .. బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలు అగ్రకులాలు ఎంతమంది ఉన్నారో ఒక అధికారికంగా లెక్క తీసి అలాంటి లెక్కలను శాసనసభ వేదికగా అధికారికంగా ప్రకటించి సాహసోపేతమైన చర్య చేపట్టిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని తెలియజేశారు. గతంలో ఎవ్వరు ఇలాంటి సాహసోపేత నిర్ణయం చేపట్టలేదని, సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కులగణన చేపట్టగా.. ప్రతిపక్షాలు ప్రతి చిన్న విషయాన్ని భూతద్దంలో చేసి చూపిస్తున్నాయని, ఇలాంటివి సరి కాదన్నారు. ఏదైనా సద్విమర్శ ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే స్వాగతిస్తామని, అంతేగాని ప్రతి చిన్న విషయానికి విమర్శించడం తగదని అన్నారు. కులగణన సర్వే తో బీసీలకు 42% జనాభా ఉందని తెలిసిందని, అదేవిధంగా ఎస్సీ ఎస్టీ మైనార్టీల సైతం వారికున్న జనాభా స్థాయిలో.. మేము ఎంత ఉంటే మాకు అంత అదే స్థాయిలో రిజర్వేషన్లు దక్కాలనే ఒక రకమైన డిమాండ్ ఉందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ సైతం సహేతుకంగా చేపట్టి అన్ని వర్గాలకు సమ న్యాయం చేసేలా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, మందకృష్ణ మాదిగ సైతం సీఎం రేవంత్ రెడ్డిని కలిసి కొన్ని సూచనలు చేశారని వాటిని సైతం రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని అన్ని చర్యలు చేపడుతుందని అన్నారు. గతంలో కేవలం కొన్ని గంటల వ్యవధిలో ఆగమేఘాల మీద సర్వే చేపట్టారని, అయితే సర్వే రిపోర్ట్ ను గత ప్రభుత్వం ఎన్నడూ అధికారికంగా విడుదల చేయలేదని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం పకడ్బందీగా 50 రోజులపాటు కులగణన సర్వే చేపట్టి శాసనసభలో అధికారికంగా ప్రవేశపెట్టి పూర్తిస్థాయిలో ఆమోద ముద్ర వేయించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి ,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు అందరికీ

మిగతా 2లో

## ఇష్టా రాజ్యాంగ విధుల నిర్వహణ

(మొదటి పేజీ తరువాయి)



**ఉపాధ్యాయులు లేక పాఠశాల విలవిల**

విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఒక ఉపాధ్యాయురాలు లీవ్ లో ఉన్నారని పేర్కొన్నారు. మీరన్న పాఠశాలకు సమయ పాలన పాటించాలని అడగగా మాటలు దాటా వేస్తు ఎమన్నా రాసుకో అంటూ నిర్లక్ష్య వైఖరితో సమాధానాలు చెబుతున్నారు. ఈ ప్రాంతం సరిహద్దున ఉండటంతో మండల అధికారులు అడగకా ఉపాధ్యాయులు ఎప్పుడోస్తారో తెలియదు ఎప్పుడు వెళ్తారో తెలియదని విద్యార్థులు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా జిల్లా అధికారులు స్పందించి విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకొని విద్యార్థులకు నాణ్యమైన, నూతన విద్యా ప్రమాణాలతో విద్యను బోధించాలని ఆయా గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.

## కులగణన చేపట్టిన దమ్మున్న నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

దక్కుతుందని అన్నారు. కుల గణన సర్వేలో మిగిలిపోయిన మూడు లక్షల కుటుంబాలు సైతం మరోసారి చేపడుతున్న సర్వేలో పూర్తి వివరాలు అందించి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బాలకృష్ణారెడ్డి, చంద్రకాంత్ గౌడ్, రవికుమార్ యాదవ్, గణేష్ కుమార్, ఏ రవికుమార్, ఆనంద్ గౌడ్, కోళ్ళ వెంకటేష్, రాజప్ప గౌడ్, శివరాం రెడ్డి, కావలి ఆంజనేయులు, కావలి రాజేందర్, కల్లూరి గోవర్ధన్, గుంతలి రవి, వాకిటి భాస్కర్, ఆనంపల్లి రమేష్, శేఖర్, రాము ,తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండలంలోని జూపల్లిలో బీఆర్ఎస్ అదినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ నాయకులు ఘనంగా జరపుకొన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్క జైసాల్ యాదవ్, కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ యద్మ సత్యం హాజరై కేక్ కట్ చేసి కేసీఆర్ జన్మదిన శుభకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ కార్యకర్తలు అధైర్యపడవద్దని మళ్లి కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని దీమా వ్యక్తం చేశారు. తెలంగాణ అభివృద్ధి ప్రదాత నిండు నూరేళ్లు ఉండాలని కోరారు రాష్ట్రాన్ని ముందు ముందు మరింత అభివృద్ధి చేయగలిగే నాయకుడు కేసీఆర్ అని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ అన్నారు. కేసీఆర్ జన్మదినం సందర్భంగా జూపల్లిలో అన్నధానం చేశారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కలమందల జగపతి, నాయకులు భిక్షపతియాదవ్, మండల మాజీ కో-ఆప్షన్ సభ్యుడు సలీం, బీఆర్ఎస్ మండల కార్యదర్శి పగడాల ఆంజనేయులు, పీఏసీఎస్ డైరక్టర్ రమేష్ కొండల్, శ్రీరామ లు, మంతోజు తిరుపతయ్యచారి, బొజ్జయ్య, రియాజ్. రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేసిన జిల్లా గ్రంధాలయ చైర్మన్ మల్లు నర్సింహా రెడ్డి

**పాలమూరు మేజర్ న్యూస్ :** పదో తరగతి వార్షిక పరీక్షలు దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే యన్నం శ్రీనివాస్ రెడ్డి స్వంత నిధులతో రూపొందించిన డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్‌ను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి సోమవారం పట్టణంలోని బ్రైట్ స్కూల్, దయానంద్ విద్యామందిర్, సేంట్ మేరీస్, శివ శివాని పాఠశాలలో పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ ఎమ్మెల్యే నియోజకవర్గంలోని పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ ను అందిస్తున్నారని తెలిపారు. ఈ మెటీరియల్స్ కేవలం మన మహబూబ్ నగర్ విద్యార్థులకు మాత్రమే అందుబాటులో ఉన్నాయని చెప్పారు . బాగా చదువు కొని రానున్న పదవ తరగతి వార్షిక పరీక్షల్లో మీరంతా ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేంధర్, ఓబిసి సెల్ మండల అధ్యక్షులు రాజు గౌడ్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించండి

**- ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆదివాసీ జిల్లా చైర్మన్ లింగం నాయక్**

**- పాఠశాలలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కారించాలని సూచన**





**బాలానగర్, మేజర్ న్యూస్ :** బాలనగర్ మండల పరిధిలోనీ పెద్దయ్యపల్లి గ్రామ శివారులోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను ఆదివాసీ కాంగ్రెస్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా చైర్మన్ లింగం నాయక్ ఆధ్వర్యంలో ఆకస్మికంగ సందర్శించి వివిధ సమస్యలను తెలుసుకున్నారు. పెరిగిన కాస్మొటిక్ ఛార్జ్ ప్రకారం మెను ఇంప్లిమెంట్, నాణ్యమైన భోజనం ఏర్పాటు గురించి, ప్రిన్సిపల్ లక్ష్మారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ తో చర్చించారు. ప్రస్తుతం బాలికలకు కేటాయించిన డార్మేంట్రి నిరుపయోగంలో ఉంచడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు ఉండాల్సిన స్టాఫ్ అటెండెన్స్ రిజిస్టర్ లో స్థానికంగా లేకున్నా రిజిస్టర్ పెట్టడంపై వారిపైన ఆగ్రహించడం జరిగిందనీ ఈ ఎం ఆర్ ఎస్ చుట్టున్న కాంపౌండ్ కు బడ్జెట్ వచ్చిన ఎందుకు వాల్ ఎత్తు పెంచడంలేదని ప్రిన్సిపల్ ను అడిగారు. సరిహద్దు గోడ కేవలం 4 అడుగుల ఎత్తులో ఉంది, ఇది హాని కలిగించే మరియు సులభంగా దాటగలిగేలా చేస్తుంది, గోడలోని అనేక భాగాలు విరిగిపోయాయి, విద్యార్థులు ప్రాంగణం నుండి బయటకు వెళ్లడానికి ఆస్కారం ఉందని ఇప్పటికే ఉన్న సరిహద్దు గోడను పెంచేందుకు తెలంగాణ ప్రభుత్వం, గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ శాఖ నిధులు మంజూరు చేసినప్పటికీ నేటికీ ఎలాంటి పనులు చేపట్టలేదని ప్రశ్నించారు. గోడ ఎత్తును పెంచి, దెబ్బతిన్న ప్రాంతాలలోవీలైనంత త్వరగా సరిచేయాలని కోరారు. విద్యార్థుల భద్రత మరియు భద్రతను నిర్ధారించడానికి ఇది చాలా కీలకమని, పరిశుభ్రత ప్రమాణాలు సరిగా లేకపోవడం వల్ల విద్యార్థుల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని పారిశుద్ధ్య సౌకర్యాలను తక్షణమే మెరుగుపరచాలని తగిన సంఖ్యలో మరుగుదొడ్లు, నిర్మించాలని తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. పాఠశాల భవనంలో బాలుర విద్యార్థులకు సరిపోను మరుగుదొడ్లు లేనందున బహిర్భూమికి బయటకు వెళ్లాల్సి వస్తుందని దీనివల్ల విద్యార్థుల చదువులకు ఆటంకం కలుగుతుందనీ అన్నారు. బాలికల వసతి గృహంలో అవసరమైన సౌకర్యాలు లేవని, వాటికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వసతి గృహం నిర్మించినా విద్యుత్ సరఫరా చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు పాఠశాలలో సిబ్బంది తక్కువ ఉండడం వలన విద్యార్థుల బోధనపై ప్రభావం చూపుతుందని కావున పూర్తిస్థాయిలో సిబ్బంది వచ్చే విధంగా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శంకర్ నాయక్, మండల ఆదివాసి చైర్మన్ బద్రు నాయక్, వెంకట్ నాయక్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**- డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ పంపిణీలో మూడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్**





**పాలమూరు మేజర్‌న్యూస్:** త్వరలో జరగనున్న పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ అన్నారు. సోమవారం మహబూబ్ నగర్ పట్టణంలోని సన్ షైన్ హైస్కూల్, స్టేయిన్లీ మాడల్ స్కూల్ లిటిల్ రోజ్ హైస్కూల్ చాణక్య హైస్కూల్, బ్రిలియంట్ హైస్కూల్‌లో పదవ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే ఆత్మీయ కానుకగా డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్‌ను ఉచితంగా అందజేశారు. అనంతరం అయన మాట్లాడుతూ మహబూబ్‌నగర్‌ను ఎడ్యుకేషనల్ హబ్‌గా అభివృద్ధి చేసే లక్ష్యంతో ఎమ్మెల్యే యన్నం శ్రీనివాసరెడ్డి కృషి చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. తన సొంత నిధులతో ఉచితంగా డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్‌ను ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యా సంస్థల్లో చదివే పదవ తరగతి విద్యార్థులకు అందజేస్తున్నారని చెప్పారు. అన్ని సబ్జెక్టులు శ్రద్దగా చదివితేనే ఉన్నత చదువులకు ఎలాంటి ఇబ్బందులూ రావని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు శాంతన్న యాదవ్, కిషన్ నాయక్ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ దైవ మార్గంలో నడవాలి : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ దైవ మార్గంలో నడవాలని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని మార్చాల గ్రామంలో శ్రీ ప్రసన్నాంజనేయ ఆలయంలో సీతారాముల లక్ష్మణ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా ధ్వజస్తంభ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగి ఉండాలని సూచించారు, దేవాలయాల్లో మానసిక ప్రశాంతత దొరుకుతుందన్నారు, దేవాలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ను ఘనంగా సత్కరించి మెమొంటో అందజేశారు, ఈ కార్యక్రమంలో నాయకులు ఆనంద్ కుమార్, సురేందర్ రెడ్డి, ఎజాస్, సతీష్, రమ కాంత్ రెడ్డి, జంగయ్య, భాస్కర్, రవి గౌడ్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, గ్రామస్తులు, దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు ఉన్నారు.

# రైతుల ఉసురు పోసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**వంగూరు మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఉసురు పోసుకుంటుందని బిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు గణేష్ రావు కల్వకుర్తి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మంద రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ పాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేసి ఆదుకుందన్నారు. రైతుబంధు రైతు బీమా తో పాటు నిరంతరాయంగా కరెంటు సాగునీరు అందించి రైతులను ఆదుకున్నట్లు తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ రైతుల గుండెల్లో చెరగని ముద్ర వేసి రైతు బాంధవుడు అయ్యారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీల పేరుతో ఎన్నోమాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి రైతులను మోసం చేస్తుందన్నారు. రెండు లక్షల రుణమాఫీ పూర్తిగా అమలు కాలేదన్నారు. ప్రభుత్వ హామీతో అప్పులు చేసి రెండు లక్షలకు పైన ఉన్న బాకీ డబ్బులను రైతులు బ్యాంకుల్లో చెల్లించి మాఫీకోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన రైతులందరికీ రుణమాఫీని పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ రెండు సీజన్లు దాటినా రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేయలేదన్నారు. రైతు భరోసా డబ్బులకు వాయిదాలు పెడుతూ ఊరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందన్నారు. రైతులందరికీ వెంటనే రైతు భరోసా డబ్బులను వారి ఖాతాలో జమ చేయాలన్నారు.సీఎం రేవంత్ రెడ్డి పై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకొని గెలిపిస్తే ఏమాత్రం న్యాయం జరగడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి జీవన్ నాయక్ ప్రవీణ్ కుమార్ రెడ్డి అక్కి ఎలాగౌడ్ అంజయ్య లక్ష్మణ్ సత్యం నిరంజన్ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్య కథనానికి స్పందన

### - సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులు ప్రారంభం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ నగర్ పోస్ట్ ఆఫీస్ వెనకాల గల్లి లో ఉన్న రోడ్డును తవ్వి వదిలేయడంతో "సిసి రోడ్డుకు మోక్షం ఎప్పుడు.. ?" అంటూ సోమవారం సూర్య దినపత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన అధికారులు, కాంట్రాక్టర్ వెంటనే సిసి రోడ్డు, డ్రైనేజ్ పనులను ప్రారంభించారు. డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉండడంతో జెసిబి సహాయంతో తొలగించి, డ్రైనేజీ, సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు, నాణ్యత పరిమాణంలో పనులు చేస్తామని కాంట్రాక్టర్ పేర్కొన్నారు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్వరితగతిన పూర్తిచేస్తామన్నారు, డ్రైనేజీ, సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో ఆయా దుకాణాల వ్యాపారస్తులు, బాటసారులు, కాలనీ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

## నల్లమల్ల ప్రాంతానికి చెందిన వేద పండితుడు కృష్ణమోహన్శాస్త్రికి అరుదైన అవార్డు





**అచ్చంపేట మేజర్ న్యూస్ :** నల్లమల అచ్చంపేట ప్రాంతానికి చెందిన వేద పండితుడు శ్రీ మూలమల్ల కృష్ణమోహన్శాస్త్రికి విశ్వ ఆర్ట్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో భారతీయ కళా వైభవం 2025 అవార్డును ఆదివారం రాత్రి ప్రధానం చేశారు హైదరాబాదులోని తెలంగాణ సారస్వతపరిషత్లో నిర్వహించిన కార్యక్రమంలో జ్యోతిష్యం, వేదకళలో సేవలందించినందుకు గాను బాలాజీ విశిష్ట పురస్కారాన్ని అందజేశారు. కృష్ణమోహన్ శాస్త్రి మాట్లాడుతూ అవార్డు తనకు మరింత బాధ్యత పెంచిందని అన్నారు. అచ్చంపేటకు చెందిన కృష్ణమోహన్ శాస్త్రికి అవార్డు రావడం పట్ల పలువురు స్థానికులుతమ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రక్షిత మహిళా సొసైటీకి 50వేల రూపాయల ఆర్థిక సహాయం

### - సిబిఎం ట్రస్ట్ చైర్మన్ మాజీ జడ్పీటీసీ డాక్టర్ చిక్కుడు అనురాధ




**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** అచ్చంపేట పట్టణంలో రక్షిత మహిళా సొసైటీ ఆధ్వర్యంలో నిరుద్యోగ మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కొరకై సిబిఎం ట్రస్ట్ నుండి 50 వేల రూపాయలను రక్షిత మహిళా సొసైటీకి అందజేయడం జరిగిందని సిబిఎం ట్రస్ట్ చైర్మన్ మాజీ జడ్పీటీసీ డాక్టర్ చిక్కుడు అనురాధ తెలిపారు సొసైటీ ద్వారా శిక్షణ పొందుతున్న మహిళామణులకు ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ శిక్షణ సర్టిఫికెట్లను సొసైటీ సభ్యులతో కలిసి ప్రధానం చేయడం జరిగింది మహిళా అభివృద్ధికి , మహిళా సాధికారతే లక్ష్యంగా ఉపాధి అవకాశాలు కల్పించడానికి తమ వంతుగా సిబీఎం ట్రస్ట్ నుండి సహాయ సహకారాలు ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## జిల్లా పరిషత్ పాఠశాల తనిఖీ చేసిన కలెక్టర్ సిక్త పట్నాయక్





**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారయణ పేట జిల్లా మద్దూరు మండలం పేదిరిపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పాఠశాలను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంట సరుకులు కూరగాయలను పరిశీలించి శుచీ,శుభ్రత తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. విద్యా బోధన,భోజన వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని భోజన నిర్వాహకులకు సూచించారు. అదేవిధంగా 8,9 మరియు పదవ తరగతి విద్యార్థులతో మమేకమై అనువాల్ పరీక్ష ప్రతి ఒక్కరు 10/10 సాధించని సూచించారు. వందకు వందశాతం సాధించినప్పుడే పాఠశాల, గురువుల మరియు తమ తల్లి దండ్రుల పేర్లు నిలబెట్ట లన్నారు. తనిఖీ సందర్భగా కలెక్టర్ వెంబడి మండల విద్యాధికారి మరియు పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

## లక్ష్మి చెన్నకేశవ స్వామి రాయల గండి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయండి

### - ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** అచ్చంపేట నియోజక వర్గంలోని పదర మండలం శ్రీలక్ష్మీచెన్నకేశవ స్వామి దేవస్థానం రాయలగండీ బ్రహ్మోత్సవాలు జాతర ఏర్పాట్లపై సంబంధిత శాఖ అధికారులు దేవస్థాన కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశాన్ని అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించారు మార్చి 4వ తేదీ నుండి జరిగే శ్రీ రాయల గండి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని రెవెన్యూ, దేవాదాయ, ఇరిగేషన్ ,పంచాయతీ రాజ్, ఆరోగ్య, పోలీస్ ,సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి ఏర్పాట్లు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు జాతరకు వచ్చే భక్తులు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా మంచినీటి సౌకర్యం ఇతర వసతులు కల్పించాలినీ ఐదు రోజులపాటు జరిగే జాతరకు మంత్రులు ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు అధికారులు హాజరవుతున్నారు కాబట్టి ఎటువంటి అసౌకర్యం కలిగించకుండా ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశించారు అనంతరం బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్లను విడుదల చేశారు కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు దేవస్థాన కమిటీ సభ్యులు ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## సఖి సెంటర్‌కు ఎల్.ఈ.డీ. టీవీని అందజేసిన భీష్మరాజ్ ఫౌండేషన్

### - సఖి సెంటర్ ఆవరణలో మొక్కలను నాటిన రాజ్ కుమార్ రెడ్డి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** ఆపదలో ఉన్న మహిళలకు రక్షణ కల్పిస్తూ వారికి అభయహస్తాన్ని అందిస్తున్న సఖి వన్ స్టాఫ్ సెంటర్ సేవలు అభినందనీయమని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు.%శ్రీ% జిల్లా కేంద్రంలో ఉన్న సఖి వన్ స్టాఫ్ సెంటర్‌కు వివిధ సమస్యల నిమిత్తం వచ్చే యువతు లకు, మహిళలకు పలు రకాల అంశాల గురించి వివరిస్తూ వారిలో మనోధైర్యాన్ని నింపేందుకు వారు టీవీ అవసరం ఉందని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డికి ఫౌండేషన్ సభ్యుల ద్వారా కలిసి వివరించారు. సిబ్బంది విజ్ఞప్తి మేరకు సఖి వన్ స్టాఫ్ సెంటర్ కు అవసరం ఉన్న ఎల్.ఈ.డీ టీవీని అందజేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రేమ విఫలమై, కుటుంబ సభ్యులతో గొడవలు పడి, భార్యాభర్తలు తగాదాలు పడి తమను ఆశ్రయించే మహిళలకు సఖి వన్ స్టాఫ్ సెంటర్ సిబ్బంది ధైర్యం చెబుతూ, వారికి అవసరమైన సలహాలు, సూచనలు ఇస్తూ రక్షణ కల్పించడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం సఖి వన్ స్టాఫ్ సెంటర్ ఆవరణలో రాజ్ కుమార్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులు, సెంటర్ సిబ్బందితో కలిసి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో సఖి వన్ స్టాఫ్ సెంటర్ నారాయణపేట శాఖ అడ్మినిస్ట్రేటర్ క్రాంతిరేఖ, పారామెడికల్ లక్ష్మమ్మ, సిబ్బంది సుజాత, సరోజ, కేసరి, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, మన్నె గోపాల్, సుదర్శన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రుద్రారెడ్డి, నర్సింహులు, శివరాజ్, చామకూర నగేష్, ఎం.సంతోష్, వెంకటరావు, నర్సింహులు, కృష్ణ, నగరి నాగురావు పాల్గొన్నారు.

## రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చండి : వ్యవసాయ కార్యాలయం ఎదుట బిజెపి నిరసన



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను దగా చేస్తుందని బిజెపి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి నంబిరాజు, అసెంబ్లీ కన్వీనర్ కురువ రమేష్ లు విమర్శించారు. సోమవారం మండల వ్యవసాయ అధికారి కార్యాలయం ఎదుట నిరసన ధర్నా చేపట్టారు. రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఈ ప్రజా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వారు విమర్శించారు. రెండు లక్షల రైతు రుణమాఫీ ఇప్పటికి పూర్తిస్థాయిలో మాఫీ కాలేదని అదే విధంగా సన్న వడ్లకు క్వింటాల్ కు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి ఇప్పటివరకు మండలంలో చాలామంది రైతులు బోనస్ రాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు భరోసా కింద 15 వేలు అందిస్తామని చెప్పి 12 వేలకు కుదించి రైతులను మోసం చేశారన్నారు .ఇప్పటివరకు మూడు ఎకరాలకు మాత్రమే రైతు భరోసా అందించి మిగతా ఎకరాలకు రైతు భరోసా రాక రైతులు రెవెన్యూ, వ్యవసాయ కార్యాలయాల చుట్టూ తిరగలేక ఇబ్బందులు పడుతున్నారని వారు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చని ప్రభుత్వాన్ని రాబోయే రోజుల్లో రైతులే గుణపాఠం చెప్తారన్నారు. ఇప్పటికైనా అధికారులు రైతుల సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో రైతుల పక్షాన బిజెపిపెద్ద ఎత్తున ఆందోళన చేపడుతుందని వారు హెచ్చరించారు. వ్యవసాయ అధికారి లేకపోవడంతో కార్యాలయం గోడలకు వినతి పత్రాన్ని నేతలు అంటించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు డాక్టర్ వెంకటేశ్వర రెడ్డి, శ్రీకృష్ణ, మహేష్ యాదవ్ ,ఎర్ర వెంకటన్న, శేఖర్ ,నర్సింలు యాదవ్, బాలస్వామి యాదవ్ ,బాలచందర్ శెట్టి, చంద్రన్న, రమేష్ ఆయా గ్రామాల పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిల్లీలోని లీడర్షిప్ కాంక్లేవ్‌కు శివ కుమార్ ఎంపిక



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామివివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్ ను ఈ నెల 21న డిల్లీ లోని భారత్ మండలంలో స్కూల్ ఆఫ్ అల్టిమేట్ లీడర్షిప్ సంస్థ ఆధ్వర్యంలో లీడర్షిప్ కాంక్లేవ్ కు ఎంపిక చేశారు. దేశంలో వివిధ రంగాలలో దేశాభివృద్ధికి పనిచేస్తున్న యువతను ఎంపిక చేసి వారి ఆలోచనలను ప్రముఖ వక్తలతో చర్చించి,వక్తల సూచనలను వినే గొప్ప అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ, ప్రముఖ నాయకులు ,వక్తలు యువతతో మాట్లాడనున్నారు. యువత వ్యవసాయ అభివృద్ధి పై, సామాజిక సేవ కార్యక్రమాల పై ఎలా పనిచెయ్యాలి అనే అంశాలను వక్తల దృష్టికి తీసుకెళ్లాని శివకుమార్ తెలిపారు. శివ కుమార్ ఎంపిక కావడం పట్ల పలువురు అభినందించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**అడ్డాకుల, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సోమవారం అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన శ్రీధర్ రెడ్డి తండ్రి వెంకటేశ్వర్ రెడ్డికి దేవరకద్ర శాసనసభ్యుడు జి. మధుసూదన్ రెడ్డి ఆదేశాలతో మండల కాంగ్రెస్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జి .విజయ మోహన్ రెడ్డి. దేవరకద్ర మైనార్టీ సెల్ అధ్యక్షుడు షఫీ అహ్మద్, మండల యూత్ అధ్యక్షులు శరత్ కుమార్ రెడ్డి. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పరశురాములు, మదనపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శేఖర్ రెడ్డి, మహబూబ్‌నగర్ సోషల్ మీడియా పార్లమెంట్ కోఆర్డినేటర్ ప్రేమ్ కుమార్, మాజీ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీష్ చారి. విలేజ్ వైస్ ప్రెసిడెంట్ మోహన్, రాములు, శేఖర్ సాగర్ దాసరి రాములు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వర ఆలయానికి 25000 విరాళం అందించిన మున్సిపల్ కౌన్సిలర్ కొత్త శ్రీనివాసులు



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట మండల పరిధిలో గల శ్రీశైల ఉత్తరముక ద్వారమైన శ్రీ ఉమామహేశ్వర దేవస్థానంలో సోమవారం నాగర్ కర్నూల్ మున్సిపల్ కౌన్సిలర్ కొత్త శ్రీనివాసులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో నిర్వహించే అన్నదానం కి తమవంతుగా 25000 (ఇరవై అయిదు వేల రూపాయలు విరాళం అందించారు) విరాళం అందించిన కౌన్సిలర్ కొత్త శ్రీనివాసులు ను ఉమామహేశ్వర దేవస్థానం చైర్మన్ బీరం మాధవరెడ్డి శాలవతో సన్మానించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం దాత కౌన్సిలర్ కొత్త శ్రీనివాసులు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు, ఉమామహేశ్వర దేవస్థానం దినదిన అభివృద్ధి చెందుతుందని ,ఆలయవృతికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాస్ రావు, పాలక మండలి సభ్యులు పవన్,మాత్రు పాల్గొన్నారు.

## ముస్తాబు అవుతున్న వెల్టూర్ గ్రామంలోని శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయం



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండల పరిధిలోని వెల్టూర్ గ్రామంలో ఈనెల 21నుండి ప్రారంభమయ్యే శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి బ్రహ్మోత్సవాలకు సంబంధించి దేవాలయానికి రంగు, రంగుల కలర్లతో ముస్తాబు చేస్తున్న వేళాఏడు రోజులపాటు అంగరంగ వైభవంగా కొనసాగే బ్రహ్మోత్సవాల్లో భాగంగా 24తేదీన మంగళవారం ఉదయం 10:00 గంటలకు అమ్మవారి కళ్యాణం జరుగుతుందని ఆలయ కమిటీ నిర్వాహకులు నర్సయ్య, బాలరాజు, లక్ష్మయ్య, నిరంజన్, దుర్గయ్య సోమవారం ఒక ప్రకటంలో తెలిపారు.

## ప్రాథమిక పాఠశాలలో జాయిన్ అయిన ఉపాధ్యాయురాలు




**కృష్ణ మేజర్‌న్యూస్:** మండలంలోని కున్సి ప్రాథమిక పాఠశాలకు కొత్త ఉపాధ్యాయురాలు అమృతమ్మ ను సోమవారం నియమించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్లే శివరాజ్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2008 డీఎస్సీ ద్వారా ఎన్నికైన కొత్త ఉపాధ్యాయులను నియమించారన్నారు. ఆనంతరం ప్రధానోపాధ్యాయులు అధ్వర్యంలో సోమవారం అమృతమ్మ జాయిన్ అయినట్లు తెలిపారు. పాఠశాల పై ప్రత్యేక శ్రద్ధ వహించి నూతన ఉపాధ్యాయులను నియమించిన మండల విద్యాధికారి , పిఆర్టియు టీఎస్ జిల్లా అధ్యక్షులు, జిహెచ్ఎం లకు పాఠశాల బృందం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ప్రధానోపాధ్యాయురాలు సంతోషి, ఉపాధ్యాయులు నరేందర్, శరణబసవ, అశోక్, ప్రియాంక ,సుప్రజా, తదితరులు పాల్గొన్నారు.

# పోలేపల్లి ఎల్లమ్మ జాతరకు ఏర్పాట్లు..

- ఈనెల 20 నుండి 24 వరకు అమ్మవారి బ్రహ్మోత్సవాలు
- ఎల్లమ్మ జాతరలో జల్ది కుండ, సిడే ప్రధాన ఘట్టం
- బ్రహ్మోత్సవాల్లో పాల్గొననున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**కోస్గి మేజర్ న్యూస్:** మినీ మేడారం గా పేరుగాంచిన పోలేపల్లి ఎల్లమ్మ జాతర బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నారు. ధరణిని ఏలే తల్లిగా, భక్తుల పాలిట కల్పవల్లిగా విరాజిల్లుతున్న పోలేపల్లి ఎల్లమ్మ ఇక్కడ స్వయంభుగా వెల్లడం విశేషం. మేడారం జాతర తర్వాత ప్రాధాన్యతను సంతరించుకున్న పోలేపల్లి ఎల్లమ్మ జాతర అంగరంగవైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. ఈనెల 20 నుండి 24 వరకు కొనసాగే బ్రహ్మోత్సవాలకు మహారాష్ట్ర, కర్ణాటక తదితర ప్రాంతాల నుండి భక్తులు ఎక్కువ సంఖ్యలో హాజవుతుండడంతో వారు ఏర్పాట్లలో ఆలయ ఈవో రాజేందర్ రెడ్డి, ఆలయ చైర్మన్ జయ రాములు, ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

**అమ్మవారి చరిత్ర..** పూర్వం పోలేపల్లి లో ఓ రైతు తన పొలంలో గడే (నాగలి) లోతుగా వెళ్లడం లేదని ఆ రైతు బరువు పెట్టేందుకు రాయిని వెతకసాగాడు. తన పొలంలోనే దొరికిన పొడవాటి రాయిని నాగలి పై పెట్టి దున్నడు. సాయంత్రం నాగలి విడిచి ఇంటికి వెళ్ళాడు. మరుసటి రోజు పొలం దున్నేందుకు వచ్చిన రైతుకు గడెంపై రాయి కనిపించకపోవడంతో వెతక సాగాడు ముందు రోజు దొరికిన దగ్గరే రాయి పడి ఉండడాన్ని చూసిన రైతు ఆశ్చర్యానికి గురై గడెం కు రాయి కట్టి దున్నాడు. మరుసటి రోజు మళ్లీ అదే తంతు కొనసాగింది. దీంతో రైతు అర్ధరాత్రి 12 గంటలకు వచ్చి పరిశీలించాడు. సమయంలో రాయి తెల్లని వస్త్రాలను ధరించి అమ్మవారి రూపంలో దర్శనమిచ్చింది.దీనితో రైతు విషయాన్ని గ్రామస్థులకు తెలపడంతో అమ్మవారిగా దర్శనమిచ్చిన రాయిని యదా స్థానంలోనే రాయి కి పూజలు నిర్వహించారు.అదే నేడు పోలేపల్లి అమ్మవారిగా పూజలందుకుంటుంది.

**జాతరలో సిడే ప్రధాన ఘట్టం..** పోలేపల్లి జాతరలో ప్రధాన ఘట్టాలుగా జల్ది కుండ,సీడే జల్ది కుండ సమీప బావి నుండి తీసుకువచ్చిన తరువాత అమ్మవారి సిడే ఉత్సవాలు నిర్వహిస్తారు.గతంలో సిడె కు జోగిని కట్టి సీడే ఆలయం చుట్టూ తిప్పేవారు.నేడు సీడే కు ఊయల కట్టి అందులో అమ్మవారి విగ్రహాన్ని పెట్టి సీడే ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.సీడే కార్యక్రమం మొదలు భక్తులు అమ్మవారిపై గువ్వల బండారు చల్లుతూ ఉత్సవాలలో పాల్గొంటారు.

**జాతరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక..** పోలేపల్లి జాతర ఉత్సవాలకు మొదటిసారిగా చరిత్రలోనే పోలేపల్లి జాతరకు ముఖ్యమంత్రి రావడం విశేషం.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతర ప్రధాన ఘట్టంమైన సీడే కార్యక్రమంలో పాల్గొననున్నారు. ముఖ్యమంత్రి రాక కోసం వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక జైన్, ఇతర ఉన్నతాధికారులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారని ఆలయ ఈవో రాజేందర్ రెడ్డి,చైర్మన్ జయరాములు తెలిపారు.

# మహిళల ఎదుగుదలకు స్వయం ఉపాధి ఎంతో అవసరం

- విజయవంతమైన మహిళ జాబ్ మేళా
- టాస్క్ సీఈఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మహిళల ఎదుగుదలకు స్వయం ఉపాధి ఎంతో అవసరమని టాస్క్ సీఈఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం పట్టణంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయం వద్ద ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా సాధికారతే లక్ష్యంగా ఏర్పాటు చేసిన మహిళా జాబ్ మేళా కార్యక్రమం విజయవంతమైంది, పెద్ద సంఖ్యలో యువతులు, మహిళలు, వివిధ ప్రముఖ ఎలక్ట్రానిక్ కి కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు, జాబ్ మేళలో పాల్గొన్న కల్వకుర్తి పట్టణ ప్రాంత మహిళల నుండి దరఖాస్తులు స్వీకరించారు, త్వరలోనే నియోజకవర్గ వ్యాప్తంగా ఐక్యత ఫౌండేషన్ సహకారంతో మహిళా జాబ్ మేళలు నిర్వహించి రిక్రూయిట్మెంట్ చేపట్టడం జరుగుతుందన్నారు,ఈ సంధర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించి ఆర్థిక భరోసా అందించడమే తమ లక్ష్యమన్నారు. జాబ్ మేళకు వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న మహిళలకు ప్రత్యేక ధన్యవాదాల తెలిపారు, మహిళల కోసం ఇంత గొప్ప కార్యక్రమం చేపట్టి,మహిళల ఎదుగుదలకు సహకారం అందిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి, ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీ ప్రతినిధులకు మహిళలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో నియోజవర్గ మహిళలు, ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీ ప్రతినిధులు, టాస్క్ సిబ్బంది, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## శ్రీ భ్రమరాంబ దేవాలయ ఐదవ వార్షికోత్సవం ఉత్సవాలు





**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట పట్టణంలోని శ్రీ భ్రమరాంబ దేవాలయ 5 వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం సాయంత్రం 7 గంటలకు మంటపారాధన కలిశ స్థాపన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం ఉదయం 7 గంటల 30 నిమిషాలకు ప్రతి ఇంటినుంచి కలశంలో నీరు తీసుకొని ఉట్ల కోనేరు నుంచి శ్రీ భ్రమరాంబ దేవాలయ వరకు ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి అధ్యక్షులు పోగల శ్రీధర్. ప్రధాన కార్యదర్శి సతీష్. కోశాధికారి వెంకటేష్ వారి ఆధ్వర్యంలో అభిషేకం నిర్వహించారు. తదుపరి హెూమం మరియు పార్వతి పరమేశ్వరుల, సీతారామచంద్రుల కళ్యాణ మహెూత్సవం, తదుపరి తీర్థ ప్రసాదాలు స్వీకరించి అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు మధ్యాహ్నం 1 గంటలకు భోజన కార్యక్రమాలు చేపట్టారు ఈ కార్యక్రమంలో అచ్చంపేట పుర ప్రముఖులు,భక్తులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## పలు ఫర్టిలైజర్ షాపులను తనిఖీచేసిన పెబ్బేరు వ్యవసాయ అధికారి



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపురం మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర ట్రేడర్స్ ఫర్టిలైజర్,పెస్టిసైడ్స్ షాపులను పెబ్బేరు అగ్రికల్చర్ అధికారి షేక్ మున్న తనిఖీలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి షాపు యాజమాన్యంతో మాట్లాడుతూ రైతులకు నాణ్యతమైన పురుగుమందులను ఇవ్వాలని, భూమికి హాని కలిగించే గడ్డి మందులను అమ్మకూడదని వారు అన్నారు. రైతుల పంటలను పరిశీలించి తెగుళ్ళకు సంబంధించిన పురుగుమందులను అందజేయాలని వారు తెలియజేశారు. పంటలకు ఎరువు, యూరియాను అధిక మోతాదులో చల్లించకూడదని తగినంతనే పంటలకు ఎరువులను అందించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీనరసింహ ట్రేడర్స్ యజమాని ఓంకార్, లక్ష్మీ సాయి ట్రేడర్స్ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**మక్తల్ మేజర్ న్యూస్** తెలంగాణ బిఆర్ఎస్ పార్ట్ అధినేత  తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను సోమవారం పట్టణ కేంద్రంలోని శ్రీ పడమటి ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కటింగ్ అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లబ్రెడ్ల పంపిణీ కార్యక్రమాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ మండల పార్టీ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు చిన్న హనుమంతు రాజుల ఆసిరెడ్డిలు మాట్లాడుతూ కెసిఆర్పది సంవత్సరాల్లో తెలంగాణను అన్ని విధాలుగా అబివృద్ధి చేరసారు అని తెలంగాణ రాష్ట్ర సాధనలో అలుపెరగని పోరాటం చేసిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందని వారు అన్నారు కెసిఆర్ ఆయు ఆర్యోగలతో  సంతోషంగా నిండు నూరేళ్లు జీవించి ఉండాలని రాబోయే రోజుల్లో మళ్ళీ కెసిఆర్ సిఎం కావడం ఖాయం అన్నారు ఈ కార్యక్రమంలో  అనుగొండ మాజీ సర్పంచ్ కొత్త కాపు గోవర్ధన్ రెడ్డి, గుడిగండ్ల మాజీ సర్పంచ్ కిష్టన్న, మక్తల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు అన్వర్ హుస్సేను, జగ్గలి రాములు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తిరుపతయ్య, వెంకటేశ్వర్ రెడ్డి, జూట్ల శంకర్,అశోక్ కుమార్ గౌడ్,అజ్గర్ అలీ మీనన్, సాధిక్, జుట్ల సాగర్ శ్రావణ్ కుమార్, సత్యనారాయణ గౌడ్, నరసింహులు నాయుడు, గుంటి రఘు, బండారి ఆనంద్, ఆంజనేయులు, గోవింద్, అమ్రేష్, కురువ ఎల్లప్ప, కురువ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు











**అడ్డాకుల, మేజర్‌న్యూస్:** అడ్డాకుల మండలంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 71వ జన్మదిన వేడుకలను బారాస నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు అడ్డాకుల మండల కేంద్రంలోని  ఆర్టీసీ బస్టాండ్ కూడలిలో కేక్ కట్ చేసి ఆనందోత్సవాలతో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వృద్ధులు, మహిళలకు  పండ్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో అడ్డాకుల మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు టి. శ్రీనివాస్ రెడ్డి, మండల సింగిల్ విండో చైర్మన్ మద్దూరి జితేందర్ రెడ్డి, మండల మాజీ రైతు బంధు సమితి అధ్యక్షుడు బి. తిరుపతిరెడ్డి, తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు మద్దూరి చంద్రమోహన్ రెడ్డి,  మండల మాజీ కోఆప్షన్ ఖాజా గోరి, మాజీ ఎంపీటీసీ రంగన్న గౌడ్, మండల బారాస నాయకులు  గోద జయన్న గౌడ్, డి. విజయ్ కుమార్ రెడ్డి, కావలి కృష్ణయ్య, మండలంలోని  గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ లు , బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు, యూత్ కమిటీ అధ్యక్షులు పాల్గొన్నారు.

**అమరచింత, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రెడ్డి యొక్క జన్మదిన వేడుకలను అమరచింత మండల కేంద్రంలో సోమవారం బీఆర్ ఎస్ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. అమరచింత పట్టణంలోని మాజీ జెడ్పిటిసి రాజేందర్ సింగ్ స్వగృహం ఆవరణలో మాజీ సీఎం కేసీఆర్ యొక్క జన్మదిన పురస్కరించుకొని పురపాలక మాజీ చైర్ పర్సన్ వి. మంగమ్మ, పట్టణ అధ్యక్షుడు నరసింహులు గౌడ్, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ ఎస్. ఏ. రాజు, రమేష్ ముదిరాజు లు కేకును కట్ చేసి కెసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజేందర్ సింగ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకుడు, రైతు బాంధవుడు, సుపరి పాలకుడైన మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రానికి 10 సంవత్సరాలుగా పరిపాలన అందించి రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో ఉంచిన గొప్ప నాయకుడని కొనియాడారు. బీఆర్ఎస్ శ్రేణులందరూ కెసిఆర్ యొక్క అడుగుజాడల్లో నడవాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం. నరేష్ రెడ్డి,  నాగభూషణం గౌడ్, బాలరాజు, కో ఆప్షన్ సభ్యుడు శాన్వాస్ ఖాన్, జింక రవి,జయ సింహా రెడ్డి, షంషీర్, సయ్యద్ కలాం పాషా, ఆటో ఖదీర్, రఘు తదితరులు పాల్గొన్నారు.

**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణం లో తెలుగు తల్లి విగ్రహం దగ్గర సోమవారం తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నేత, బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను అచ్చంపేట పట్టణంలోని తెలుగు తల్లీ విగ్రహం దగ్గర మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమం చేపట్టి ఆమరణమైన ఆహార దీక్ష చేసి మృత్యు అంచుల వరకు చేరి పట్టుదలతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన రాష్ట్ర ప్రధాత కల్వకుంటచంద్రశేఖర రావుఅని రాష్ట్రవ్యాప్తంగా సకల జనుల సమ్మె విద్యార్థుల ఆందోళనతో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో 27వ రాష్ట్రంగా సాధించిన ఘనత కెసిఆర్ దేనని అన్నారు. ఈ కార్యక్రమంలో  మైనారిటీ లీడర్ అమీనుదిన్, కౌన్సిలర్స్  రమేష్ రావు, కుత్బుదిన్ మరియు సింగల్ విండో డైరెక్టర్ శంకర్ మాదిగ, కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు రాకేష్ వర్మ, జానీ ,రవి , రాజు, పరశురామ్, శశి, నిరంజన్, అజ్జు పాల్గొన్నరు.

**దేవరకద్ర మేజర్ న్యూస్ :** ఉద్యమ నేత  తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా దేవరకద్ర మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు మరియు గర్భిణీ స్త్రీ లకు పండ్లు పంపిణీ చేసారు. నాయకులు మాట్లాడుతూ కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రిగా రావాలంటూ మరికొద్ది రోజుల్లోనే ప్రజలే ఉద్యమాలు చేస్తారని పేర్కొన్నారు. దశాబ్దాల అణిచివేత, దోపిడీ పీడల నుంచి తెలంగాణ జాతికి కేసీఆర్ విముక్తి కల్పించారన్నారు. ఉమ్మడి పాలనలో మన భాష, యాసలను అవహేళలనకు గురవుతుంతే కేసీఆర్ ఉద్యమించి స్వరాష్ట్ర కలను నిజం చేశారన్నారు. కేసీఆర్ పాలనలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. నేడు ఆయన71 పుట్టినరోజు సందర్భంగా నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, తిరిగి తెలంగాణ ముఖ్యమంత్రి పదవి అధిరోహించాలన్నారు. తెలంగాణ ప్రజలకు బంగారు బాటలు వేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ , పట్టణ అధ్యక్షులు మున్నూరు బాల్ రాజ్ , మాజీ ముడా డైరెక్టర్ కర్ణం రాజు , నాయకులు చల్మా రెడ్డి , ఉప్పరి సత్యం , సయ్యద్ గౌస్ , బండ హన్మి రెడ్డి , కేంగూరి యాదయ్య , రవితేజ , భార్గవ్ , నవీన్ , అస్నోద్దీన్ ,టీవి మజర్ , బాల్ రాజు , శాలి ఆంజనేయులు , ఊషన్న , జగన్ మరియు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు , అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**మిడ్జిల్ మేజర్ న్యూస్** :మిడ్జిల్ మండల కేంద్రంలో తెలంగాణ సాధకులు, బంగారు తెలంగాణ నిర్మాత ,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావ్ జన్మదినం  సందర్భంగా మిడ్జిల్ మండలం కేంద్రం బస్టాండ్ లో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. మండలంలోని వివిధ గ్రామాల  పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సుధా బాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ సుదర్శన్ .సర్పంచుల సంగం మాజీ అధ్యక్షులు జంగారెడ్డి,రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ లు సంయుక్త జైపాల్ రెడ్డి, రాధికా వెంకట్ రెడ్డి, నారాయణ్ రెడ్డి,రాధికా  ప్రతాప్ రెడ్డి, మంజుల భాస్కర్, మంగమ్మ శ్రీనివాస్ లు,యూత్ వింగ్ అధ్యక్షులు బంగారు,మండల నాయకులు సుకుమార్, నవీన్ చారి,వెంకటయ్య,కరుణాకర్ రెడ్డి, ఆచారి,జగన్ గౌడ్ రాఘవేందర్ ,భాస్కర్ చారి, మాజీ వార్డు సభ్యులు గోపాల్ ముదిరాజ్, చంద్రశేఖర్, రవీంద్ర,సురేష్ కుమార్ రవీందర్,శ్రీశైలం,మోహన్ యాదవ్ నర్సింహా, వరుణ్, జగన్ గౌడ్,లక్ష్మణ్.పవర్ జైపాల్ రెడ్డి, మధు, జగన్ గౌడ్, తిరుపతి నాయక్  భాస్కర్,నరేష్ గౌడ్,శ్రీనివాస్ చారి, భాస్కర్ చారి, మహేష్, మల్లేష్,రాము వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

**రేవల్లి మెజార్ న్యూస్ :** ఆవిర్భావ తెలంగాణ మొదటి ముఖ్య మంత్రి, మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ జన్మదిన వేడుకలు సోమవారం రేవల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు శివరాం రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. శివరాం రెడ్డి పాఠశాల విద్యార్థులకు స్వీట్లు పంచుతూ కేక్ కట్ చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ 60 ఏళ్ల తెలంగాణ స్వరాష్ట్ర కలలను సహకారం చేసి తొమ్మిదిన్నర ఏండ్లలో తెలంగాణను అభివృద్ధి లో నడిపి లాభాలను రాష్ట్రని కలుగజేసి, దేశానికి ఆదర్శంగా నిలిపారన్నారు. అభివృద్ధి సంక్షేమాలకు చిరునామగా తెలంగాణను నిలిపిన కేసీఆర్ దీర్ఘాయుష్యుతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలన్నారు. ఈ కార్యక్రమంలో రేవల్లి బిఆర్ఎస్ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.












***1000 మొక్కలను నాటిన మాజీ జడ్పీటీసీ, జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు***

**ధరూర్ మేజర్ న్యూస్ :** బీఆర్ఎస్ పార్టీ అధినేత,తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా గ్రీన్ ఇండియా చాలెంజ్ సృష్టికర్త మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా గట్టు మండలం బల్గెర గ్రామంలో ఫారెస్ట్ నందు 1000 మొక్కలు నాటి కేసీఆర్కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా బాసు హనుమంతు నాయుడు  మాట్లాడుతూ రైతు బంధువు, హరిత ప్రేమికుడు కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా మొక్కలు నాటి వృక్షార్చన ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు అంగడి బసవరాజ్,నూర్ పాషా,పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రాము నాయుడు, బాసు గోపాల్,తిమ్మప్ప గౌడ్, బాసు బొజ్జయ్య నాయుడు,రాయపురం వీరేష్,రాజు నాయుడు, కొళాయి భాస్కర్, కంగారు తిమ్మప్ప, సామేలు, నరసింహులు, సిద్దు, రాజు గోపాల్, లోకేష్ ,రోల్లి కృష్ణ, జంగం రవి, నల్లగట్ల రాముడు,తిమ్మ రెడ్డి, %సతీ%. నాయుడు, మరియు పార్టీనాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు, ఫారెస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్సీలో ఆధార్ సెంటర్ ప్రారంభం



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో గల ఎమ్మార్సీ(మండల విద్యావనరుల కేంద్రం)కార్యాలయంలో ఆధార్ సెంటర్ ను ఎంఈఓ నాగ్యా నాయక్ సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మండల పరిధిలో గల ప్రాథమిక,ప్రాథమికోన్నత,ఉన్నత పాఠశాల,లలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు అందరూ,ప్రస్తుతం వారి దగ్గర ఉన్న ఆధార్ కార్డులో ఏమైనా లోపాలు ఉంటే ఈ సెంటర్ ద్వారా సరిచేసుకోగలరని,ఈఆధార్ కార్డును"అపార్"(ఆటోమేటెడ్ పర్మనెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ)కార్డుకు అనుసంధానం చేసుకోగలరని,ఈఅవకాశాన్ని మండల పరిధిలోని అన్ని పాఠశాలల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, ఈ విషయాన్ని మండల పరిధిలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులకు అవగాహన కల్పించాలని,ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కారుకొండ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దశరథ్ నాయక్,చౌదూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,సిఆర్పిలు గోపాల్ నాయక్,జనార్ధన్,ఎమ్మార్సీ కార్యాలయ సిబ్బంది వేణుగోపాల్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లింగంపల్లిలో టీబి క్యాంప్



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్,జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కృష్ణ,టీబి నివారణ అధికారి డాక్టర్ మల్లికార్జున్ ల అదేశానుసారం నవాబుపేట్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో ఏసిఎఫ్(క్షయ నిర్ధారణ పరీక్ష)ఎక్రే క్యాంపును నిర్వహించారు.ఈ క్యాంపులో మొత్తం132 మందికి పరీక్షించి అందులో52 మందికి ఎక్రే తీయడం జరిగింది,16మందికి కళ్ళే పరీక్ష, ముగ్గురికి నాట్ పరీక్ష చేయడం జరిగింది.సూపర్వైజర్ శ్రీనివాసులు, బాలరాజ్ తెలియజేశారు. ఈకార్యక్రమంలో లింగంపల్లి గ్రామ పెద్దలు,గ్రామ పంచాయతీ కార్యదర్శి, వైద్య సిబ్బంది రాజు, వేణు, స్థానిక ఏఎన్ఎం సంతోష, రామేశ్వరి, వాహబ్, స్వాతి, ఆశా కార్యకర్తలు కవిత, సుశీల, జ్యోతి, నాగమణి, పద్మావతి, లలిత, అరుణ, గీత తదితరులు పాల్గొన్నారు.

## అంతర్గత మార్కుల పరిశీలన



**కోస్గి మేజర్ న్యూస్:** పదవతరగతి వార్షిక పరీక్షలను పురస్కరిచుకొని అంతర్గత మార్కుల పరిశీలనా బృందం పదవ తరగతి మార్కుల పరిశీలన నిర్వహించారు. సోమవారం కోస్గి మండలం మీర్జాపూర్ ఉన్నత పాఠశాలను సందర్శించిన బృంద అధికారి కృష్ణ గౌడ్ విద్యార్థుల మార్కులను పరిశీలించారు. సబ్జెక్ట్ వారీగా విద్యార్థులకు కేటాయించిన మార్కులను వారి నోట్ పుస్తకాలు పరిశీలించి ధ్రువీకరించారు. ప్రతి సబ్జెక్టు కు సంభందించి పాఠశాల స్థాయిలో ఉపాధ్యాయులు కేటాయించిన మార్కుల జాబితాతో సరిపోల్చి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు ఉమామహేశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు సిద్ది రాములు, త్రిగుణ, మల్లేశం భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీలలో మఖ్తల్ విద్యార్థులకు బహుమతులు



**మక్తల్ మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లాలో ఆదివారం జరిగినటువంటి 2025 సం, గాను డ్రాగన్ షోటు ఖాన్ కరాటే డు ఇండియా స్పోర్ట్స్ నిర్వహించిన 24వ నేషనల్ ఆల్ స్టైల్ కరాటే పోటీలలో మక్తల్ మెయిన్ క్లాసు విద్యార్థులు. ప్రతి ఒక్కరికి గాను మొదటి, ద్వతియా బహుమతులు పొందారు. స్పేరింగ్ విభాగంలో,ధరణి మనివర్ధన్,ఇతేష్, వేద, రేణుక, కౌశిక్, కార్తీక్, సాహెఫ్,మన్హ, జాహరా, మనోజ్, పూజ, కథావిభాగంలో, సంగీత, స్వాతి, కల్పన బహుమతులు గెలుచుకున్నారని కరాటే క్లబ్ ఫౌండర్ శలామ్ బిన్ వైస్ ప్రసిడెంట్ కే.అంజన్ ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో ఎగ్జామినర్ అంబ్రెష్ పిల్లలను అభినందించారు.

# కలెక్టర్ గారు చర్య తీస్కోండి విద్య శాఖ పై దృష్టి పెట్టండి



**మహబూబ్నగర్, మేజర్ న్యూస్ :** విద్యార్థులను వేధింపులకు గురి చేస్తున్న రాజాపూర్ కేజీబీవీ ఎస్ ఓ పావని ,ఇంగ్లీష్ టీచర్ మంజుల ను సర్వీస్ నుండి రేమో చేయాలి. పేపర్లలో వచ్చే వరకు స్పందించని అధికారులు,పూర్తిగా రెండు సంవత్సరాలనుండి లోపించిన పర్యవేక్షణ కేజీబీవీ ల కమిషన్స్ మత్తు వదిలి కేజీబీవీ అధికారులు బెయటికి రావాలి. లేదంటే స్వచ్ఛందంగా చేతకాదని రాజీనామా చేస్కోవ్వాలి ఆ పోస్ట్ కు విద్యార్థుల దగ్గరి నుండి డబ్బులు వసూలు చేస్తున్న ఎస్ ఓ గ్రూప్ కి సంబందించిన సి ఆర్ టిలు కావాలనే కేజీబీవీ ల నుండి నెల నెల కమిషన్స్ కోసం ఇవ్వన్నీ ఇలా కప్పి పెడుతున్నారా జిల్లా విద్యాశాఖ అధికారులు ..? ఎస్ ఓ, కొందరు సి ఆర్ టి లు ఒక గ్రూప్ – ఇతర సి ఆర్ టి లు రెండు గ్రూప్ లు గా విడిపోవడానికి కేజీబీవీ సిబ్బంది అనుకున్నారా...? లేక కబాడీ, క్రికెట్, కొక్కో ప్లేయర్స్ అనుకున్నారా....? సెక్టోరియల్ ఆఫీసర్స్ ఉన్నారా..? లేదా ఆ పోస్ట్ గాలికి వదిలేశారా...? మహబూబ్నగర్ జిల్లా రాజాపూర్ మండలంలోని కేజీబీవీ పాఠశాల లోని సమస్యలు విద్యార్థినిలను మానసికంగా వేధింపులకు గురి చేయడమే గాక,కులం పేరుతో దూసిస్తున్న ఇంగ్లీష్ సి ఆర్ టి మరియు స్పెషల్ ఆఫీసర్ ను సర్వీస్ నుండి రిమో చేయాలని,కులం పేరుతో దూసిస్తున్న ఇంగ్లీష్ సిఆర్టి మంజులపై ఎస్సీ, ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరుతున్నాం. వీరి వేధింపులు తట్టుకోలేక విద్యార్థులు ఇంటికి పారిపోతున్నారని,ఒకానొక సందర్భంలో ఆత్మహత్య చేసుకోవడానికి యత్నించినట్లు విద్యార్థులు తెలుపుతున్నారు.విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టకపోవడమే గాక...విద్యార్థుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారు. విద్యార్థులకు పెట్టాల్చిన మట్టన్,చికెన్,గుడ్లు వీటితో పాటు స్నాక్స్, ఫుడ్ ఏవి కూడా సక్రమంగా పెట్టడం లేదు.పాఠశాలకు వస్తున్న నిధులను విద్యార్థుల కోసం వినియోగించకుండా దుర్వినియోగం చేస్తున్నారు. పాఠశాలకు సక్రమంగా రాకుండా విచ్చలవిడిగా సెలువులు పెట్టుకుంటున్నారు.స్కూల్ విషయాలు బయటివారికి ఎవరికీ చెప్పొదని విద్యార్థులను కర్రలతో కొడుతూ భయపెడుతున్నారు. స్పెషల్ ఆఫీసర్ గారు టీచర్స్ మధ్య విబేధాలు సృష్టించి గ్రూప్ లుగా ఏర్పరచి పబ్బం గడుపుకుంటున్నారు. విద్యార్థులు వీరి వేధింపుల గురించి,అక్రమాల గురించి మీడియా లో వచ్చే వరకు మండల,జిల్లా అధికారులు స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తుంది.అక్కడ ఉన్న ఎం ఈ ఓ గారు పి ఆర్ టి యు నాయకులతో కలిసి కేజీబీవీ కి వెళ్తూ ఎవరైతే విద్యార్థులను కులం పేరుతో దూసిస్తున్నారో, వేధింపులకు గురిచేస్తున్న వారికే వత్తాసుపలుకుతున్నారు. బియ్యం బస్తాలు మాయం. వీటన్నింటికీ కారణం అవుతున్న స్పెషల్ ఆఫీసర్ పావని మరియు సి ఆర్ టి మంజుల ను సర్వీస్ నుండి రెమో చేయాలని, సి ఆర్ టి మంజుల పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరుచున్నాము. ఇప్పటికైనా ఎంక్వైర్ పర్ఫెక్ట్ గా చేయించి బాధ్యులపై చర్య తీసుకుంటారని విద్యార్థులకు న్యాయం చేస్తారని డీఈవో గారిని కోరుతున్నాం ప్రశాంత్ జిల్లా కార్యదర్శి, భరత్ కుమార్ గ్రాడ్యుయేట్స్ అసోసియాషన్ సెక్రెటరీ, సంతోష్ రాథోడ్, బంజారాగిరిజన సమైక్య జిల్లా కార్యదర్శ, పర్శ బంజారాగిరిజన సమైక్య జిల్లా అధ్యక్షులు, శ్రవణ్ బంజారా గిరిజన సమైక్య స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్, రమేష్ బి ఇడి యూనియన్.

## జనాభా దామాషా ప్రకారం 42% బిసి రిజర్వేషన్ కేటాయించిన తర్వాత స్థనిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ వినతి పత్రం అంద జేసిన బీసీ నాయకులు



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** బిసి జాగృతి సేన తరపున రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి ప్రధాన అందమైన బీసీ కులగాణ న ఆధారంగా రిజర్వేషన్లు ప్రకటించాలని బీసీ నాయకులు ఎడ్ల కుర్మయ్య సోమవారం కలెక్టర్ కి విన్నతీ పత్రం అందజేశారు మార్చి నెలలో ప్రవేశపెట్టే వార్షిక బడ్జెట్ లో రాష్ట్ర ప్రభుత్వం బిసి బకు జనాభా దామాషా నిష్పత్తిన బడ్జెట్ లో 50 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని,బిసి డిని ప్రణాళిక ఏర్పాటు చేసి ప్రతి వార్షిక బడ్జెట్లో అదనంగా 20వేల కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం గత సంవత్సరం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ లో20వేల కోట్ల బడ్జెట్ కేటాయించ కుండ విస్మరించిందని, ఈ వార్షిక బడ్జెట్ లో వాటితో కలిసి బిసి లకు 40వేల కోట్ల టడ్జెట్ కేటాయించి బిసి సామాజిక వర్గానికి చెందిన నిరుద్యోగులకు, చేతివృత్తిదారులకు ఉపాధి కల్పించాలని అలాగే స్థానిక సంస్థల ఎన్నికలలో చట్టబద్ధతతో కూడిన 42 శాతం రిజర్వేషన్లు కటాయించాకే ఎన్నికలు నిర్వహించాలని హెచ్చరించారు ఈకార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు బొడ్డు గణేష్ పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ సైన్స్ మరియు ఆర్ట్స్ కళాశాలలకు బస్ సౌకర్యం కల్పించాలి

### - ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంఘణమోని బంగారు బాబు



**నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని నెల్లి కొండ గేట్ దగ్గర ఉన్న ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల, శ్రీపురం రోడ్ లో రూబీ గార్డెన్ కు దగ్గర ఉన్న ప్రభుత్వ ఆర్ట్స్ డిగ్రీ కళాశాలకు బస్సు సౌకర్యం కల్పించాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంఘనమోని బంగారు బాబు డిమాండ్ చేశారు. సోమవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఉన్న భుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ డిగ్రీ కళాశాలలకు బస్ సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ డిపో మేనేజర్ యాదయ్య కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారు బాబు మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ ఆర్ట్స్ కాలేజీ విద్యార్థులకు మరియు సైన్స్ కాలేజీ విద్యార్థులకు ఉదయం సాయంత్రం బస్సు లు లేక విద్యార్థులు చాలా అవస్థలు పడుతున్నారని, కళాశాలకు రావడానికి నాన్న తంతాలు పడి రావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఉదయం 9:45 కు మరియు సాయంకాలం 4:15 కు కళాశాలలకు బస్సు సౌకర్యం కల్పించాలని మరియు అన్ని కళాశాలల గేట్ల దగ్గర బస్సులు ఆపాలని డిఎం కు వివరించడం జరిగిందన్నారు. త్వరలో మా విద్యార్థుల బస్సు సౌకర్యం సమస్యను తీర్చాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంగనమోని బంగారు బాబు, నాగర్ కర్నూల్ సోషల్ మీడియా ఇంచార్జి ప్రసాద్, సంయుక్త కార్యదర్శి మల్లేష్ యాదవ్, శారద, శివ, కేల్ కన్వీనర్ రమేష్, శివ, భరత్, చాపల నరేష్, మహేష్ ,రమేష్ ఏబీవీపీ నాయకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## స్నేహా చికెన్ అక్రమాలపై ఢిల్లీలో ఫిర్యాదు చేసిన రాచాల

### - కేంద్ర కాలుష్య నియంత్రణ మండలికి రాచాల విజ్ఞప్తి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** అనధికార నీటి వెలికితీత, ప్రభుత్వ భూమి ఆక్రమణ, మరియు పర్యావరణ ఉల్లంఘనలకు పాల్పడుతున్న స్నేహ చికెన్ పరిశ్రమపై చర్యలు తీసుకోవాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ కేంద్ర కాలుష్య నియంత్రణ మండలిలో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సోమవారం ఢిల్లీ లోని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శిని కలిసి కంపెనీ చేస్తున్న అక్రమాలను వివరించారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ స్నేహ చికెన్ పరిశ్రమ యొక్క తనిఖీ చేయని కార్యకలాపాలు పర్యావరణ క్షీణతకు, సహజ వనరుల క్షీణతకు మరియు స్థానిక సమాజానికి తీవ్రమైన ఆరోగ్య ప్రమాదాలకు కారణమవుతున్నాయని,ఈ ఉల్లంఘనలపై బాధిత రైతులు, నిర్వాసితులు ఆందోళనలు చేసినప్పటికీ అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదు కాబట్టి, స్నేహ చికెన్ పరిశ్రమకు వ్యతిరేకంగా కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి జోక్యం చేసుకుని తక్షణ పరిష్కార చర్యలను ప్రారంభించాలని కోరారు.తెలంగాణ రాష్ట్రంలోని వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామంలో గల శంకర సముద్రం రిజర్వాయర్ నుంచి స్నేహ చికెన్ ఇండస్ట్రీస్ ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నీటిని తీసుకెళుతుందని, దీనివల్ల సాగునీరు, తాగునీరు కోసం రిజర్వాయర్పై ఆధారపడిన స్థానిక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ నీరు, భూమి మరియు చెట్ల చట్టం (వాల్టా), 2002 రిజర్వాయర్ నీటి పారిశ్రామిక వినియోగం వ్యవసాయ మరియు తాగునీటి అవసరాలకు రాజీ పడకూడదని ఆదేశించిందని, అయినప్పటికీ కంపెనీ ప్రతిరోజూ లక్షల లీటర్లను దౌర్జన్యంగా తీసుకెళ్తుందన్నారు. స్నేహ చికెన్ ఇండస్ట్రీస్ మరియు దాని కార్యకలాపాలపై తక్షణ పర్యావరణ ఆడిట్ నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.శంకర సముద్రం రిజర్వాయర్ కోసం నీటి వెలికితీత అనుమతులను తనిఖీ చేసి, పర్యావరణ ఉల్లంఘనలపై దర్యాప్తు చేసి పరిశ్రమకు అవసరమైన షోకాజ్ నోటీసులు జారీ చేయమని తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలిని ఆదేశించాలని కోరారు. పర్యావరణానికి మరింత నష్టం జరగకుండా నిరోధించడానికి అవసరమైన కాలుష్య నియంత్రణ మరియు వ్యర్థాల నిర్మూలన చర్యలు అమలులో ఉన్నాయో లేదో నిర్ధారించుకొని, వెల్టూరు గ్రామంలో అక్రమంగా ఆక్రమించబడిన ప్రభుత్వ భూమిని పునరుద్ధరించడానికి మరియు భూమి ఆక్రమణపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకొని ముందుకెళ్లాలన్నారు. పర్యావరణ పరిరక్షణ మరియు నియంత్రణ అమలులో కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి యొక్క నిబద్ధతను నేను విశ్వసిస్తున్నానని, మరియు ప్రభావిత ప్రాంతంలోని సహజ వనరులు, ప్రజారోగ్యం మరియు వ్యవసాయ జీవనోపాధిని కాపాడేందుకు తక్షణ చర్యకు తీసుకోవాలని కోరినట్లు రాచాల తెలిపారు.

## ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ప్యానల్ టీం.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలను సోమవారం ప్యానల్ టీం సందర్శించారు ఈ సందర్భంగా పదవ తరగతి ఇంటర్నల్ మార్క్స్ వెరిఫికేషన్, ప్రాజెక్ట్ వర్క్ అసైన్మెంట్స్ నోట్స్ వెరిఫికేషన్ చేశారు. పాఠశాలకు వచ్చిన ప్యానల్ టీం మాస్టర్ శ్రీమతి సరళ సబ్జెక్టుకు సంబంధించిన ఉపాధ్యాయులను ఉపాధ్యాయురాలు హాజరయ్యారు అనంతరం పాఠశాల తరఫున ఉపాధ్యాయురాలు సరళ ప్యానల్ టీం ను శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, శ్రీ ఎం లింగస్వామి, పాల్గొన్నారు.

## ఆశీర్వదించిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి.



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** నర్సింగ్ తాండాలో మాజీ సర్పంచ్ సభవట్ బన్ని, వార్యనాయక్ కుమారుడు రమేష్ వివాహంలో నూతన వధువరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి.మాజీ ప్రజా ప్రతినిధులు,మండల నాయకులు పాల్గొన్నారు.

## మారుమోగిన శివ నామ స్మరణ



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బాపన్ పల్లిలో గ్రామంలో శివనామ స్మరణతో మారుమోగిన శివ స్వాముల శోభాయాత్ర మరియు దాదాపు 150 మంది శివ స్వాములు శ్రీశైలానికి పాదయాత్ర మొదలుపెట్టారు. ఇట్టి పాదయాత్రలో గురుస్వాములు మరియు శివ స్వాములు కే రాజు స్వామి, బి రాజు స్వామి, మల్లిఖార్జున స్వామి మొదలగు స్వాములు పాదయాత్ర చేపట్టారు.

## 20వ ఏటా శ్రీశైలానికి పాదయాత్రగా బయలుదేరిన శివస్వాములు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మల్ రెడ్డి పల్లి గ్రామం నుండి శ్రీశైలానికి 20వ ఏటా పాదయాత్రగా శివ స్వాములు బయలుదేరారు. దాదాపుగా ప్రతి సంవత్సరం పాదాయాత్రగా వెళ్ళుతున్నారు. ఇందులో గురు స్వాములు అశోక్, బోయిని ఉషనప్ప, మహిపాల్, శివరామ్, ఉన్నారు. అంతకుముందు ఇరుముడులు కట్టుకొని ప్రతేక పూజలు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ కాంగ్రేస్ నాయకులు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపాల్, %ాదీజ% మండల అధ్యక్షులు శివకుమార్, బోయిని బాల్ రాజ్ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనీ డప్పు మెలలాలతో సాగనంపారు.

### దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ సూర్య మోహన్ రెడ్డి



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలం వెంకటాపూర్ గ్రామంలో కొత్తపల్లి వెంకట రాం రెడ్డి దశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొని సంతాపం తెలిపారు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెల్లగుంది వీరన్న.మరికల్ పట్టణ అధ్యక్షులు హరీష్,సీనియర్ నాయకులు సత్యన్న. రామకృష్ణ రెడ్డి.మల్లారెడ్డి. రాఘవేంద్ర.విజయ్.గోవర్ధన్, టైసాన్ రఘుశ్రీనివాస్ గౌడ్ .హనీఫ్.బోయ వెంకటేష్.రాజశేఖర్ పాల్గొన్నారు.

## వేరుశనగ ధర 7159.

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో సోమవారం వేరుశనగ ధర 7159, మధ్యంతర ధర 7112, కనిష్ట ధర 5798 సరే పలికింది, వ్యవసాయ మార్కెట్ యార్డులో 54 మంది రైతులు 426 క్వింటాల వేరుశనగ ను విక్రయించారు. మార్కెట్ యార్డు ఆధ్వర్యంలో రైతులకు మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేశారు, త్రాగునీటి సదుపాయం కల్పించారు.

### అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన అభిమన్యు రెడ్డి.



**రాజాపూర్ మేజర్న్యూస్ :** చోక్కంపేట్ గ్రామంలో మంచాల అంజయ్య(51) అనారోగ్యంతో మరణించారు. బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి.అంత్యక్రియల ఖర్చులకు 5000 రూపాయలు సాయం అందించారు. మాజీ సర్పంచ్ మంచాల కృష్ణయ్య,సేవ్యనాయక్,అజిమోద్దీన్,మంచాల మల్లేష్, నరిగే యాదయ్య, బిమయ్య, ఆవులమంద, యాదయ్య, సురేష్, శంకర్, నర్సింహులు, లక్ష్మయ్య, చెన్నయ్య, నర్సింహ, వెంకటయ్య, లక్ష్మయ్య,ఉన్నారు.

### బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఎర్రగడ్డకు చెందిన పోతులావత్ శక్రు నాయక్ (58) అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు అందజేశారు మృతి చెందిన విషయాన్ని ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథం రూపాయలు పంపించగా నాయకులు బాధిత కుమారుడు ఖాజా నాయక్ అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కొంకి వెంకటేష్ టౌన్ అధ్యక్షుడు శివన్న ఉపాధ్యక్షుడు నాగ శేషు యాదవ్ చంద్రశేఖర్ వెంకటయ్య మేస్త్రి బాలయ్య బ్యాటరీ శాంతయ్య రవి నాయక్ కొంకలి కృష్ణయ్య శ్రీశైలం వెంకటేష్ శివాలు సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## మహిళ బాలుడు అదృశ్యం కేసు నమోదు

**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని యన్మన్ గండ్ల గ్రామానికి చెందిన సంపూర్ణ తన తల్లి బైండ్ల సత్తమ్మ,కుమారుడు ఆదిత్య అదృష్టమైన సంఘటనపై కేసు నమోదు చేశామని ఎస్సై విక్రమ్ తెలిపారు.ఎస్సై విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం,మండల పరిధిలోని యన్మన్ గండ్ల గ్రామానికి చెందిన సంపూర్ణ తన భర్తతో పాటు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో జీవనం కొనసాగిస్తున్నారు.గత సంక్రాంతి పండగ సందర్భంగా తన తల్లి బైండ్ల సత్తమ్మ తన కుమారుడైన ఆదిత్యను యన్మన్ గండ్లకు తీసుకెళ్లిందని, ఈనెల14వ,తేదీన ఆదిత్యను తనతో పాటు శంషాబాద్ తీసుకొస్తున్నానని సంపూర్ణకు సమాచారం ఇచ్చి,యన్మన్ గండ్ల నుంచి బయలుదేరిన తన తల్లి సత్తమ్మ కుమారుడు ఆదిత్య అదృశ్యమైనట్లు,తమ బంధువులను,తెలిసిన వారిని వివరాలు అడిగిన ఆచూకీ లభించనందున,సంపూర్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని,దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.

### కెజిబివి లో విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

### జ్వరం టెబ్లెట్స్ మింగి ఆత్మహత్యాయత్నం

### నిర్లక్ష్యంగా కెజిబివి సింబంది

**చిన్నంబావి మేజర్ న్యూస్:** చిన్నంబావి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహంలో పదోవ తరగతి చదువుతున్న విద్యార్థిని డోలో 650 ఎమ్‌జి యెదు టాబ్లెట్స్ మింగి ఆత్మహత్యాయత్నం చేసుకుందని ఉదయం ఎనిమిది గంటల సమయంలో ప్రాథనకు రాలేదని టీచర్ కు అనుమానం వచ్చ విద్యార్థి రూమ్ కు విద్యార్థులను పంపించగా అప్పటికే ఆ సదరు విద్యార్థి టాబ్లెట్స్ మింగి స్టిఫ్ చేతులో పట్టుకొని ఏడుస్తూ ఉండగా గమనించిన విద్యార్థులు ఇంచార్జ్ ఎస్ఓ ప్రశాంతికి సమాచారం అందించగా వెంటనే అందుబాటులో ఉన్న చిన్నంబావి 108 అంబులెన్స్ నుంచి ప్రభుత్వ వీపనగండ్ల ఆసుపత్రికి తరలించి అక్కడ నుంచి మెరుగైన చికిత్స కోసం వనపర్తి పట్టణ కేంద్రంలోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. విద్యార్థిని ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు తెలిపారు. విద్యార్తి ఇంటి సమస్యల కారణంగానే ఇలాంటి చర్యలకు పడిందని వారి కుటుంబ సభ్యులు తెలిపరన్నారు. కెజిబివిలో విద్యార్థులకు సరైన అవగాహన కల్పించడంలో విఫలం అయ్యారని విద్యార్థుల పట్ల నిర్లక్ష్య వైఖరి కనపడుతుందని ఆత్మహత్యాయత్నానికి పాలపడిన అమ్మాయికి అన్ని టాబ్లెట్స్ ఎలా వచ్చాయి అంత నిర్లక్ష్య వైఖరి ఎందుకని కెజిబివి విదుర్థుల తల్లిదండ్రులు భయాందోళనలకు గురయ్యారు. నూతనంగా ఏర్పాటు చేసిన 108 అంబులెన్స్ అందుబాటులో ఉన్నాడటం వల్ల విద్యార్థినికి సరైన వైద్యం అందటం జరిగిందని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా స్వ పరిపాలన దినోత్సవం



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న పారుపల్లి గ్రామపంచాయతీలోని వున్న శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. కలెక్టర్ గా చందన, సుబ్రహ్మణ్య ,ఆరాధ్య ,సురేష్ .డీఈవోగా రాంచరణ్ ,శివపాలు, భూపాలు .ఎంఈఓ గా అక్షయ ,శివమణి .ప్రిన్సిపాల్ గా సంగీత్ ,నందచారి ,చరణ్, వంశీకృష్ణ, కౌశిక్ వ్యవహరించారు. అదేవిధంగా 50 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి విద్యాభ్యాసం చెప్పడం జరిగింది. అదేవిధంగా విద్యార్థులను శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ చైర్మన్ నరేందర్ జి, ప్రధానోపాధ్యాయురాలు సుహార , ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## నిజాముద్దీన్ ను పరామర్శించిన ఎమ్మెల్యే



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మార్చాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ మైనార్టీ నాయకులు నిజాముద్దీన్ రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స నిమిత్తం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు, విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సోమవారం ఆయన నివాసానికి చేరుకొని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తీసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే కోరారు, ఆయన వెంట నాయకులు ఆనంద్ కుమార్, సురేందర్ రెడ్డి, ఎజాస్, సతీష్, రమ కాంత్ రెడ్డి, జంగయ్య, భాస్కర్, రవి గౌడ్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

### కృష్ణ మండలానికి నూతన ఉపాధ్యాయులు



**కృష్ణ మేజర్ న్యూస్ :** కృష్ణ మండలానికి నూతన ఉపాధ్యాయులుగా నాలుగురు ను నియమించినట్లు మండల విద్యాశాఖాధికారి నిజాముద్దీన్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2008 డీఎస్సీ ద్వారా ఎన్నికైన వారిని నియమించినట్లు తెలిపారు. కున్సి, ముడుమాల్ ప్రాథమిక, హిందూపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం నూతన ఉపాధ్యాయులు జాయిన్ అయినట్లు ఎంఈఓ తెలిపారు. నూతన విద్యా ప్రమాణాలతో విద్యను భోధించి విద్యార్థులో సామర్థ్యాలు, నైపుణ్యాలు వెలికి తీయాలన్ని పలు సూచనలు, సలహాలు ఎంఈఓ సూచించారు.

## సాయం అందించిన టిక్కు నాయక్.



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** ఇబ్రహీంపల్లి,శివ స్వాముల ఇరుముడి భాగంగా ఖర్చులకు నిమిత్తం సాయం నగదు రూ.2000 బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు,అభిమన్యు యువసేన సభ్యులు టిక్కు నాయక్ అందించారు,మాజీ ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి కర్రోళ్ల స్వప్న భాస్కర్ ఆర్థిక సహాయం

**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఎర్రగడ్డ తాండాకు చెందిన పోతులావత్ శక్రు నాయక్(58) మృతి చెందడంతో ఆ కుటుంబానికి బి ఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు గుండ్రాది రాజేష్ గౌడ్ కర్రోళ్ల స్వప్న భాస్కర్ ఈ విషయాన్ని తెలుసుకుని ఆ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలు ఆ కుటుంబానికి అందజేశారు ఈ కార్యక్రమంలో మన్యం నాయక్ తండావాసులు ఉన్నారు.

## కరాటే పోటీలో సత్త చాటిన విద్యార్థులు



**కృష్ణ మేజర్ న్యూస్ :** నారాయణ పేట జిల్లా కేంద్రంలోని శీల గార్డెన్లో ఆదివారం నిర్వహించిన కరాటే పోటీలో హిందూపూర్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటి గెలుపొందారు. ఆనంతరం బహుమతులు పొందిన విద్యార్థులు దివ్య, భార్గవి, కీర్తి లను సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు అఖిల్, ఉపాధ్యాయుల బృందం అభినందించి శుభకాంక్షలు తెలిపారు. ముమ్ముందు కరాటే లో ఉత్తమ ప్రతిభ కనబరిచి మరెన్నో బహుమతులు అందుకోవాలని పేర్కొన్నారు.

## ప్రజావాణికి 18 ఫిర్యాదులు

**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ పెండింగ్ లో ఉన్న అర్జీలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 18 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బెంషాలం,ఆర్. డి. ఓ. రాంచందర్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ ఫిర్యాదులను కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలి
## -ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా సోమవారం వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో బాధితుల నుండి మొత్తం 08 ఫిర్యాదులను స్వీకరించి వాటిని చట్టప్రకారం పరిశీలించవలసిందిగా సిఐఎస్సై లకు సూచించారు. భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని ఫిర్యాదుదారులకు సూచించారు. భూములకు సంబంధించి గొడవలు పెట్టుకోరాదు అని అందరూ సామరస్యంగా మాట్లాడుకొని పరిష్కరించుకోవాలి కోరారు. అధికారులు బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని వాటిని వెంటనే పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే ఫిర్యాదులు పెండింగ్లో ఉంటే వాటికి సంబంధించిన సమాచారాన్ని బాధితులకు తప్పకుండా తెలపాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయి కావున ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ గారు కోరారు.

## మున్సిపల్ కార్మికులకు జీవో ప్రకారంగా వేతనాలు ఇవ్వాలి సిఐటియు డిమాండ్



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** సోమవారం రోజు మున్సిపల్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం సందర్భంగా స్థానిక పాత బస్టాండ్ హరితహారం.ప్లేస్ దగ్గర జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా సిఐటియు రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్, జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, మునిసిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎర్ర నరసింహులు ,జిల్లా అధ్యక్షులు ఆకుల వెంకటేష్ లు హాజరై ప్రసంగిస్తూ దేవరకద్ర గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీగా ఏర్పడిందని ఇందులో పనిచేసే కార్మికులందరికీ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ జీవో నెంబర్ 60 ప్రకారంగా కేటగిరీల వారీగా వేతనాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీలో పనిచేసిన వారందరికీ అప్గ్రేడ్ చేసి వారికి వేతనాలు చెల్లించాలని, కొందరు గత ముప్పయి. సంవత్సరాలుగా పనిచేసే చనిపోయిన ఆంజనేయులు, సత్యనారాయణ భార్యలకు పోస్టింగులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. డ్రస్సులు సబ్బులు వారాంతపు సెలవులు పీఎఫ్ ఈఎస్ఐ మున్సిపల్ చట్టం ప్రకారం అన్నింటిని అమలుపరచాలని లేనియెడల యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని వారు తెలిపారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా గౌరవాధ్యక్షులుగా వేణుగోపాల్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, అధ్యక్షులుగా రాము, కార్యదర్శిగా నరహరి, సురేష్, రాజు, అనిత, యేసు, మహేశ్వరి, చిరంజీవి, హనుమంతు, బాలు, ఉషమ్మ తదితరులు. పేర్లను ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు.

## బైపాస్ బాధితులకు న్యాయం జరిగే వరకు ఉద్యమాలు కొనసాగిస్తాం

### - ఏడవ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష - సిపిఎం, సిపిఐ నాయకులు



**చారకొండ :మేజర్ న్యూస్ :** కోదాడ జడ్చర్ల జాతీయ రహదారి (167) విస్తరణలో భాగంగా చారకొండ నుంచి మర్రిపల్లి వరకు నిర్మాణం చేపడుతున్న బైపాస్ రోడ్డులో నిరుపేదలకు చెందిన ఇల్లు కోల్పోవడంతో బాధితులు కలదాచుకోవడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రభుత్వం అధికారులు పట్టించుకోవడంలేదని వారికి న్యాయం చేసి ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు డాక్టర్ సిహెచ్ శ్రీనివాసులు అన్నారు. మండల కేంద్రంలో గత ఏడు రోజులుగా బాధితులు రిలే నిరాహార దీక్షలు చేపట్టిన ప్రభుత్వం స్పందించకపోవడంతో ఈరోజు చెరుకుపల్లి చౌరస్తా లో దీక్ష చేస్తున్న శిబిరం నుండి ఇండ్లు కోల్పోయిన బాధితులతో కలిసి సిపిఎం , సిపిఐ నాయకులు ర్యాలీగా ఎమ్మార్వో కార్యాలయం వరకు వెళ్లి ధర్నా చేపట్టడం జరిగింది ఈ ధర్నాలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు, సిపిఐ జిల్లా సమితి సభ్యుడు డాక్టర్ చిలువేరు శ్రీనివాసులు మాట్లాడుతూ పేదలు ఇల్లు కోల్పోయి నిరుపేదలు గత 15 రోజులు కావస్తున్న నేటికి కూడా ప్రభుత్వం స్పందించకుండా కాలయాపన చేస్తూ పేదల పట్ల దుర్మార్గంగా వ్యవహరిస్తుందని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. పేదలందరికీ ఏ కష్టం వచ్చినా వారికి అండగా ఉంటానని చెప్పిన ప్రభుత్వం ఇల్లు కోల్పోయి ఇంట్లో ఉన్నటువంటి నిత్యవసర సరుకులు కోల్పోయి దీనస్థితిలో ఉన్నటువంటి పేదలకు ప్రభుత్వం ఏం సమాధానం చెబుతుందని హెచ్చరించారు. ప్రజాప్రతినిధులు , అధికార యంత్రాంగం వెంటనే వారికి ఇల్లు నిర్మించి, 50 లక్షల పరిహారాన్ని పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకుంటే జిల్లా వ్యాప్తంగా బాధితుల పోరాటానికి అండగా ఉంటూ ఉద్యమాలు చేపడతామని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి వారికి అండగా నిలబడాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇల్లు కోల్పోయిన పేదల సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటాలు కొనసాగిస్తామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బి బాలస్వామి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు సిహెచ్ శ్రీనివాసులు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు ఏపీ మల్లయ్య, పాలమూరు అధ్యయన వేదిక మండల నాయకులు చింతపల్లి అశోక్ గౌడ్, రైతు సంఘం నాయకులు కిషోర్, ఎంప్లాయిస్ వాయిస్ పత్రిక సంపాదకులు కే వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా నాయకులు పి గోపాల్, ఏఎస్ఎఫ్ జిల్లా నాయకులు ప్రేమ్ కుమార్, ఇల్లు కోల్పోయిన బాధితులు, నిర్వాసితుల పోరాట కమిటీ ప్రధాన కార్యదర్శి సీమర్ల విజయ, జెల్ల అలివేల, సందూరి చిట్టెమ్మ, గుండె వెంకటమ్మ నల్ల రాములమ్మ, కవిత, గుండె బాలయ్య, గుండె బాల్ నారి గౌడ్ , అశోక్ రెడ్డి, లింగమయ్య, గ్యార లాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా నేడు రేపు నిరసన వామపక్ష పార్టీలు

**పాలమూరు మేజర్ న్యూస్ :** కేంద్ర బడ్జెట్ లో మోడీ ప్రభుత్వం ప్రజల మౌలిక అవసరాలకు కేటాయింపులు తగ్గించి సంపన్నులకు రాయితీలు పెంచిన కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నేడు, రేపు నిరసనలు చేపట్టనున్నట్టు సిపిఎం, సిపిఐ,సిపిఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్సులు ఏ రాములు, బి బాలకిషన్, సిహెచ్ రామచందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో సామాన్య ప్రజలకు తీరని ద్రోహం చేసిందని ప్రకటనలో తెలిపారు.బడ్జెట్ కు ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను రూపొందించాలని వారు డిమాండ్ చేశారు .దేశంలో 200 మంది శతకోటీశ్వరులపై నాలుగు శాతం సంపద పన్ను ప్రవేశపెట్టాలని, కార్పొరేట్ పన్ను లు పెంచాలని, వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర కల్పించాలని, ప్రభుత్వ రంగ ప్రైవేటీకరణ, ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వారికి అప్పగించడం ఆపాలని డిమాండ్ చేశారు.గ్రామీణ ఉపాధి హామీ పథకానికి 50శాతం కేటాయింపులు పెంచాలని,పార్లమెంటులో ఫైనాన్స్ బిల్లు ఆమోదించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా వ్యతిరేక బడ్జెట్ను నిరసిస్తూ అఖిలభారత వామపక్ష పార్టీల పిలుపులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా, మండల, పట్టణ కేంద్రాల్లో జరిగే నిరసన కార్యక్రమాల్లో కార్మికులు,కర్షకులు, ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## మహిళా సంఘాల నాయకులకు,విఓఏలకు శిక్షణ



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని 25 గ్రామాల నుండి వచ్చిన గ్రామ మహిళా సంఘం నాయకులకు,వివోఏలకు,మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనంలో రెండు రోజుల శిక్షణా కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. ఈ శిక్షణలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది బాలమ్మ (పిహెచ్ఎన్) విజయమ్మ(సూపర్వైజర్) శరభలింగం (హెల్త్ అసిస్టెంట్) పాల్గొని, గర్భవతులు,బాలింతలు పాటించవలసిన నియమాలు. తీసుకునే పౌష్టికాహారం,పిల్లలకు ఇవ్వాల్సిన టీకాల,వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత, 102,108 అంబులెన్స్ వాడకం,అంటువ్యాధుల నివారణ చర్యలు, కుటుంబ నియంత్రణ పద్ధతులపై అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏపీవో జీవరత్నం,సీసీలు హరిత, రామాంజనేయులు, వివోఏలు, మహిళా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేను చదువుకున్న పాఠశాలకు నేను చేసింది కృతజ్ఞత భావంతో ఉన్నాను అంతే

### - డా . రమ్య సౌజన్య వ్యవవస్థాపకులు మానవత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నీటిశుద్ధి కేంద్రం ప్రారంభం



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల గత కొన్ని రోజులుగా తాగడానికి మంచి నీళ్ళు లేకపోవడం వల్ల ఇబ్బందులకు గురి అవుతున్న విధ్యార్థుల మధ్యాహ్న బోజననికి ఇబ్బంది పడుతున్న విద్యార్థులను చూసి విద్యార్థుల దాహార్తిని దృష్టిలో ఉంచుకొని పూర్వ విద్యార్థి గా తాను చదువుకున్న మిడ్జిల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల కి ? 75,000 రూపాయల విలువ చేసే డ్రింకింగ్ వాటర్ ప్యూరిఫైర్ మానవత ఫౌండేషన్ అధ్యక్షురాలు డా. రమ్య సౌజన్య అందించారు. ఈ కార్యక్రమానికి మిడ్జిల్ పూర్వ ఆచార్యులు డి. సత్యనారాయణ ముఖ్య అతిథిగా విచ్చేసి నీటిశు ద్ధి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. రమ్య సౌజన్య మాట్లాడుతూ "ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభ గల పిడుగులు" కావున కష్టపడి చదివి ఉన్నత స్థాయి కి వెళ్లి మనకు విద్యా బుద్దులు నేర్పిన పాఠశాల కి ఎల్లప్పుడూ సహాయ సహాకారాలు అందించాలని అన్నారు. అడిగిన వెంబడే పాఠశాల కి సహాయం చేసిన డా. రమ్య సౌజన్య ని,వారి తండ్రి పూర్వ ఆచార్యులు డి. సత్య నారాయణని పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తంగేళ్ల అల్వాల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి గౌస్, సంపత్ కుమార్ ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటయ్య, సాక్షి బాల్ రెడ్డి, వార్డ్ మెంబర్స్ ఉస్మాన్, కోట్ల పర్వతాలు, మిడ్జిల్ దేవదాయ శాఖ చైర్మన్ ఎడ్ల శంకర్, మైనార్టీ నాయకులు ఎండి జహీర్, నరేందర్ రెడ్డి, నరసింహ సేటు ,మానతవ ఫౌండేషన్ సభ్యులు సందీప్,ప్రవీణ్,అనీల్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సరస్వతి, ఉపాద్యాయులు రాజేందర్ గౌడ్ ,శ్రీశైలం ,మోహన్ రెడ్డి ,కోత్య నాయక్ విద్యార్థులు పాల్గొన్నారు.

## మాకు న్యాయం చేయండి ప్రజావాణిలో పిర్యాదు - రైతు పల్లె పెద్ద జంగయ్య



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :**మిడ్జిల్ మండల కేంద్రం లో మిడ్జిల్ గ్రామ శివారులో సర్వేనెంబర్ 36/1లో 16 గుంటల భూమికి తక్షణమే జిల్లా కలెక్టర్ కి రిపోర్ట్ పంపించి నష్టపరిహారం చెల్లించాలని రైతు పల్లె పెద్ద జంగయ్య ప్రభుత్వ అధికారులను మొరపెట్టుకున్నారు. ఎన్నిసార్లు ఆఫీసుల చుట్టూ తిరగాలి మేము అన్నదమ్ములము పల్లె చిన్న జంగయ్య, పల్లె కృష్ణయ్య ముగ్గురం కలిసి ప్రభుత్వ కార్యాలయాల అవసరం కోసం మా సొంత పట్టా భూమిని ఇవ్వడం జరిగింది. దాని గాను ప్రభుత్వ అధికారులు ఆనాటి పెద్దలు సర్వేనెంబర్ 10లో 05 గుంటల భూమిని మరియు ప్రభుత్వం మార్కెట్ వాల్యూషన్ ప్రకారం నష్టపరిహారం చెల్లిస్తామని అంతేకాకుండా గ్రామపంచాయతీ స్థలాలలో ముగ్గురికి ప్లాట్లు ఇచ్చి డబల్ బెడ్ రూమ్ ఇళ్లను మంజూరు చేపిస్తామని ఆనాటి మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ,అప్పటి ప్రజాప్రతినిధులు చెప్పి ఇప్పటివరకు ఇవ్వలేదు. ఇన్ని రోజుల నుండి కాలయాపన చేస్తూ మమ్మల్ని ఇబ్బంది పెడుతున్న ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి మాకు రావాల్సినటువంటి నష్టపరిహారాన్ని చెల్లించి మాకు న్యాయం చేయకంచగలరని ప్రజా వాణి లో పిర్యాదు చేశారు.

## తెలంగాణ సాధకుడు , తెలంగాణ తొలి ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల కేంద్రంలో తెలంగాణ సాధకుడు తెలంగాణ మొదటి ముఖ్య మంత్రివర్యులు తెలంగాణ ఉద్యమకారులు కల్వకుంట్ల చంద్రశేఖరావు జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలో సంజీవరాయ గుడి దగ్గర కేక్ కట్ చేసి ప్రభుత్వ ఆస్పటల్ లో మహిళలకు వృద్ధులకు పండ్ల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది .ఇట్టి కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు సుభాష్ ,ప్రధాన కార్యదర్శి చంద్రకాంత్ ,మాజీ ఎంపీపీ నర్సప్ప ,మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు భీమయ్య గౌడ్ ,%దీ =ా% పార్టీ ముఖ్య నాయకులు మధుసూదన్ ,మాజీ సర్పంచ్ తిప్పన ,మాజీ ఎంపీటీసీ సజనాపూర్ హనుమంతు ,గ్యాంగ్ హనుమంతు ,ఎం హనుమంతు ,%దీ% రాజు ,%ఎ% రవి ,క్యాసారం భీమ్ రెడ్డి ,సోషల్ మీడియా మండల్ ఇన్చార్జ్ పుట్టి అంజి మహిళలు రైతులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా కె సి ఆర్ జన్మదిన వేడుకలు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కానుకుర్తి గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కెసిఆర్ బర్త్ డే సెలబ్రేషన్ చేయడం జరిగింది. వ లం వు రం నాయకులు మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు.ఇట్టి కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొనడం జరిగింది

## ఘనంగా కేసీఆర్ 71 వ జన్మదిన వేడుకలు



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో తెలంగాణ చౌరస్తా దగ్గర తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను మరికల్ మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు లంబడి తిరుపతయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు బాణాలు కాల్చి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్లు బెడ్లు పంపిణీ చేశారు. పసుపుల గ్రామంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పలకలు నోటుబుక్కులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు లంబడి తిరుపతయ్య మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి చంద్రశేఖర రావు అన్నారు ప్రజలకు కష్టాలను చూసి పుట్టుకొచ్చిన ఉద్యమ సూర్యుడు కేసీఆర్ అస్తిత్వం కోల్పోయిన బడుగు వర్గాల అభ్యున్నతికి రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి నిరుపేదలను ఆదుకున్న ఘనత మాజీ ముఖ్యమంత్రి కే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సురిటి చంద్రశేఖర్.కానుగంటి నారాయణ.పెంట మీద నర్సింలు.కృష్ణారెడ్డి. తదితరులు పాల్గొన్నారు

# కేసీఆర్ జన్మదిన వేడుకలు



**కృష్ణ మేజర్ న్యూస్ :** బీఆర్ఎస్ పార్టీ అధినేత,తెలంగాణ రాష్ట్ర సాధకుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని సోమవారం మండలంలోని శ్రీ క్షీరలింగేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేసీఆర్ 71వ జన్మదిన వేడుకలు నాయకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్ పంచుకున్నారు. కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ యువ నాయకులు శివరాజ్ పాటిల్,మాజీ సర్పంచ్ శివప్ప,అమరేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో అలుపెరుగని పోరాటం చేసిన ఘనత కేసిఆర్ కి దక్కుతుందని ,పది ఎండ్లలో కేసీఆర్ ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. అమలు కాని హామీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ ,15 నెలలో చేసిందేమీ లేదన్ని విమర్శించారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటుతుందన్ని, కాంగ్రెస్ సర్కార్ చేసిన మోసాలను ప్రజలకు వివరించి మళ్ళీ కేసీఆర్ ను సీఎం చేసే వరకు కంకణ బద్ధులై నాయకులు , కార్యకర్తలు పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ పాటిల్,శంకర్ నాయక్, శివప్ప, అబ్దుల్ ఖాదర్,అమరేష్,చెన్నయ్య గౌడ్,దేవప్ప, నర్సింహ రెడ్డి, సురేష్, జిందప్ప, రవి, అశోక్, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## పేటలో ఘనంగా జరిపిన కెసిఆర్ జన్మదిన వేడుకలు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు యస్. రాజేందర్ రెడ్డి ఆదేశానుసారం సోమవారం రోజు నారాయణ పేట జిల్లా కేంద్రంలోని సింగారం చౌరస్తా దగ్గర జిల్లా బి.ఆర్.ఎస్.పార్టీ కార్యాలయంలో మరియు కోయిల్ కొండ, దామరగిద్ద, ధన్వాడ, మరికల్ మండల కేంద్రాలలో కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా బి.ఆర్.ఎస్.పార్టీ శ్రేణులు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో కేక్ కటింగ్ చేసిన తర్వాత మొక్కలను నాటారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ పేట పట్టణ మరియు మండలాలకు చెందిన కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నర్వ మండల కేంద్రంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు....



**నర్వ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి నిరూపించిన ఉద్యమ నాయకుడు బి ఆర్ ఎస్ పార్టీ అధినేత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు నర్వ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. సోమవారం రోజు నర్వ మండల కేంద్రంలోతెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట చంద్రశేఖర రావు జన్మదిన కార్యక్రమం సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వి మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి మరియు అదేవిధంగా గవర్నమెంట్ హాస్పిటల్లో పండ్లు,బ్రెడ్ ప్యాకెట్స్ మరియుపాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వి మహేశ్వర్ రెడ్డి, నర్వ మండల మాజీ ఎంపీపీ జయరాములు శెట్టి, వీణావతి శంకర్ మాజీ వైస్ ఎంపీపీ, శ్రీనివాస్ రెడ్డి పిఏసిఎస్ చైర్మన్, శేఖర్ యాదవ్ బిఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు, సుధీర్,లంకల విజయ్ కుమార్, కుమార్ లింగంపల్లి అరవింద్ రెడ్డి, చిన్నారెడ్డి,డీకే జనార్ధన్, బి అంజనేయులు, నరసింహ పాతర్ చెడు,అశోక్, నాగరాజు,అజయ్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**వంగూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని బ్యాంకు చౌరస్తాలో సోమవారం మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచి వేడుకలను జరుపుకున్నారు. టపాసులు పేల్చి డీజే పాటలతో డ్యాన్సులు చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కేసీఆర్ పాత్ర చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలిపారని తెలిపారు. కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అద్భుతమైన పాలనను అందించి అన్ని వర్గాలను ఆదుకున్నారన్నారు. రైతుల గుండెల్లో కెసిఆర్ చెరగని ముద్రగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గణేష్ రావు మంద రాజేందర్ రెడ్డి నర్సింహారెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి జీవన్ నాయక్ లక్ష్మణ్ అక్కి ఎల్లా గౌడ్ సత్యం చంద్రయ్యలింగయ్యతవిటినాగేష్ అక్కి మురళి నిరంజన్ ఫకీర నిరంజన్ పరమేష్ కృష్ణ లచ్చు నాయక్ మధు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు..



**కోస్గి మేజర్ న్యూస్:** తెలంగాణ స్వరాష్ట్ర సాధకుడు, రైతు బాంధవుడు, తెలంగాణ ఉద్యమ నాయకుడు పార్టీ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం మండల బిఆర్ఎస్ నాయకులు వెంకట్ నర్సింలు ఆధ్వర్యంలో కోస్గి పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థుల తో కలిసి చెట్లు నాటి కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ జన్మదినము సందర్భంగా కేక్ కట్ చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బెడ్లు పంపిణీ చేసి, మొక్కలు నాటినట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ ఎనలేని కృషి చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో టి వెంకట నర్సింలు, పోషప్ప, సాయిలు, మాధవరెడ్డి, హనుమంతు, ఉషనప్ప గౌడ్,ఎల్లప్ప,లక్ష్మణ్ బెజ్జు నర్సింలు,చెన్నప్ప, జి కృష్ణ,బాలరాజు,వెంకటయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



**కోయిలకొండ మేజర్ న్యూస్:** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు మండల కేంద్రమైన కోయిలకొండ వివేకానంద చౌరస్తాలో సోమవారం మండల భీ ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కృష్ణయ్య సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భీ ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మాట్లాడుతూ, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ నిరంతరం ప్రజా సంక్షేమం కోసం కృషి చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా కెసిఆర్ జన్మదిన సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో భీ ఆర్ఎస్ పార్టీ నాయకులు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో, మల్కాపూర్ మాజీ ఎంపిటిసి రాజేందర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, బచ్చిరెడ్డి, షమీం , అంకిళ్ళ రవీందర్ రెడ్డి, నారాయణ గౌడ్ ,టీవీ ఖా జా, లక్ష్మీనారాయణ గౌడ్, మోదీపురం రామకృష్ణ, నా జిమ్, కురుమయ్య, పులి నరసింహులు ,సత్యం, మోహిన్, రాజా వర్ధన్ రెడ్డి , సురేందర్ రెడ్డి, ఇబ్రహీంనగర్ రాఘవులు, నరేష్ పాల్గొన్నారు.

## చారకొండ మండల కేంద్రంలో ఘనంగా కేసీఆర్ పుట్టినరోజు సంబరాలు



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా లో సోమవారం బీఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజు వేడుకలను టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు ,పండ్లు చాక్లెట్స్ పంచి ఘనంగా సంబరాలను జరుపుకున్నారు . అలాగే బాణా సంచనాలను టపాసులు కాల్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎదురే రవీందర్, మాజీ సింగిల్ విండో చైర్మన్ గజ్జ యాదయ్య గౌడ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కమలాకర్ రావు, మాజీ మండల కో ఆప్షన్ సభ్యుడు సలీం, పిఎసిఎస్ డైరెక్టర్ రమేష్, బీఆర్ఎస్ మండల కార్యదర్శి పగడాల ఆంజనేయులు, జిబిఆర్ మండల యువసేన అధ్యక్షుడు తన్నీరు రామకృష్ణ, మండల యూత్ ప్రెసిడెంట్ చింతపల్లి చండీశ్వర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు సవారి జంగయ్య గౌడ్, గుండె జాన పండు గౌడ్, సవారి శ్రీను గౌడ్, ముదిగొండ ఇదమయ్య, గుండె మల్లేష్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు అభిమానులు పాల్గొన్నారు.

## 21న జిల్లా కేంద్రానికి రానున్న సీఎం

### - బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ కలెక్టర్



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నారాయణపేట జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజ్ వద్ద వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, శంకుస్థాపనలు ప్రారంభించడానికి ఫిబ్రవరి 21 వస్తున్న సందర్భంగా జిల్లా ఎస్పీ కలెక్టర్ లుఅప్పక్ పల్లి గ్రామ శివారులో ఎలిప్యాడ్ స్థలాన్ని పబ్లిక్ మీటింగ్ సంబంధించిన స్థలాలను పరిశీలించి పోలీస్ అధికారులకు ఎలిప్యాడ్ స్థలం దగ్గర బ్యారికెట్స్ ఏర్పాటు, పబ్లిక్ మీటింగ్ వద్ద భద్రతా ఏర్పాట్లను, పార్కింగ్ స్థలాలను పరిశీలించి పోలీసు అధికారులకు భద్రతాపరమైన సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి ఎండి రియాజ్, సిఐ శివ శంకర్, ఎస్ బి సిఐ రామ్ లాల్, ఎస్ఐలు రాముడు, వెంకటేశ్వర్లు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల్లోనే మానసిక ప్రశాంతత జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** దేవాలయాల్లోనే మానసిక ప్రశాంతత దొరుకుతుందని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి అన్నారు. సోమవారం కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామంలో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ సీతారామ, లక్ష్మణ విగ్రహ పునః ప్రతిష్టపన కార్యక్రమంలో బిజెపి నాయకులతో కలిసి ఆయన పాల్గొన్నారు, ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం దేవాలయ కమిటీ సభ్యులు ఆచారిని ఘనంగా సత్కరించి జ్ఞాపిక ను అందజేశారు, భక్తులను ఉద్దేశించి ఆచారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలని హిందూ ధర్మ పరిరక్షణకు కలిసి నడవాలని సూచించారు, కేంద్ర ప్రభుత్వం దేశంలో అనేక దేవాలయాలను పున ప్రతిష్టించి సనాతన ధర్మాన్ని నిలబెట్టడం జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి, నాయకులు సూర్య కృష్ణ గౌడ్, మొగిలి దుర్గ ప్రసాద్, నీరుకంటి రాఘవేందర్ గౌడ్, నరెడ్ల శేఖర్ రెడ్డి, సురేందర్ గౌడ్, బోడ నరసింహ, శ్రీశైలం, లక్ష్మీ నరసింహ, తదితరులు ఉన్నారు.

## బురకాలు ధరించి సినిమా ఫకీల బంగారు చోరి





**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలో ఆదివారం రాత్రి సినిమా ఫకీలో టీచర్స్ కాలనీలోని న్యూ ఎక్సీడ్ పాఠశాలలోని మూడో అంతస్తు భవనంలోకి బురకాలు ధరించి భవనంలోకి చొరబడి ఇల్లు అద్దె కోసం వచ్చినామంటూ మహిళల ను బెదిరించి 12 తులాల బంగారంను గుర్తుతెలియని బుర్కా ధరించిన వ్యక్తులు బంగారాన్ని దోచుకెళ్ళారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఎస్సై, సీఐ బాధితుల ఇంటికి వెళ్లి విచారించగా అర్ధరాత్రి ఇద్దరు మహిళలు రూమ్ అద్దెకు దొరుకుతుందా అని ఇంట్లోకి చొరబడ్డారని అరిస్తే ప్రాణం తీస్తామంటూ ఘాటుగా హెచ్చరిక చేశారని బాధితులు తెలిపారు. బాధ్యతల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. దొంగతనానికి పాల్పడింది నిజంగా మహిళల అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు









**జడ్చర్ల మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర సాధకుడు,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను జడ్చర్లలో సోమవారం ఘనంగా నిర్వహించారు. జడ్చర్ల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి నేతృత్వంలో ముందుగా డాక్టర్ బి.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చెట్లను నాటారు. అనంతరం వంద పడకల ప్రభుత్వ దవాఖానాలో రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. నేతాజీ చౌరస్తాలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. సత్యేశ్వర ఆశ్రమంలో మానసిక వికలాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో ఆఫీసు వద్ద వికలాంగుల విద్యార్థులకు పళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి, డాక్టర్ లక్ష్మారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య, మండల పార్టీ అధ్యక్షులు రఘుపతి రెడ్డి,టౌన్ అధ్యక్షులు పిట్టల మురళి, బిఆర్ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సుకన్య, అధ్యాపకులు సదాశివయ్య, బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు, నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పదవ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి -కలెక్టర్ సిక్త పట్నాయక్



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** పదవ తరగతి వార్షిక పరీక్షలలో వంద శాతం ఉత్తిరిణిత సాధించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ సింగారంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ హాస్టల్ విద్యార్థులకు ప్రేరణ తరగతుల నిర్వహణలో భాగంగా నిర్వహించిన శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చిలో జరగనున్న వార్షిక పరీక్షలలో 100% ఉత్తీర్ణత సాధించి జిల్లాకు వసతి గృహాలకు మంచి పేరు తీసుకురావాలని ఆమె కోరారు. సబ్జెక్టులపై పట్టు సాధించడానికి కష్టపడి చదవాలన్నారు. ప్రతిరోజు సబ్జెక్టులపై ఉపాధ్యాయులతో అవగాహన పెంచుకొని చదవాలన్నారు. హార్డ్ వర్క్ చేస్తేనే ఏదైనా సాధ్యమవుతుందని కలెక్టర్ తెలిపారు. పరీక్షలకు 15 రోజుల ముందు అన్ని సబ్జెక్టులు ప్రిపేర్ కావాలన్నారు. అనంతరం ఆల్ ఇన్ వన్ క్వశ్చన్ బ్యాంక్ లను మరియు బి. సి. వెల్ఫేర్ మంత్రి గారి ఇన్స్పిరేషన్ లెటర్లను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి అబ్దుల్ కలీం, డిఆర్డిఓ మొగులప్ప, డి.పి.ఆర్.ఓ. రషీద్,ఉపాధ్యాయులు, స్వామి, సంగీత, నారాయణరెడ్డి, మధు, మహేష్, మధుసూదన్ రావు, వాసంత్రావు, కనకప్ప, శ్రీలక్ష్మి, రోజమని, శివప్రసాద్,వార్డెన్లు, మాసూద్, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు..

## ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల పరిధిలోని పెద్ద కడుమూర్ గ్రామంలో బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయ నవగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి పాల్గొనడం జరిగింది. నవగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి దేవాలయ కమిటీ సన్నాయి మేళతాళాలతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక పూజలు చేయగా దేవస్థాన అర్చకులు ఎమ్మెల్యే కి తీర్థ ప్రసాదాలు అందజేశారు.తరువాత దేవాలయ కమిటీ ఎమ్మెల్యే తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు జలంధర్ రెడ్డి, బాల కృష్ణ రెడ్డి,పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి, ప్రశాంత్ కుమార్ రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి,చంద్రకాంత్ గౌడ్, చెన్నయ్య సాగర్ ముఖ్య నాయకులకు శాలువలతో ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా నాయకులు క్రిష్ణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నర్వ మండల ఉపాధ్యక్షులు శరనప్ప, వివేక వర్ధన్ రెడ్డి, హన్మంత్ రెడ్డి, కిరణ్ ప్రకాష్ రెడ్డి,బలరాం గౌడ్,రవీందర్ రెడ్డి, యంకి వేంకట్ రెడ్డి,అశోక్, ఫజల్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నీళ్లు లేక అల్లాడుతున్న జనాలు



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** సోమవారం మిడ్జిల్ మండలంలోని పెద్ద గుండ్ల తాండ గ్రామపంచాయతీ మర్లబాయి తండాలో గత సంవత్సరం నుంచి మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడం పట్ల గిరిజన మహిళలు త్రాగడానికి నీళు లేక,శుభ్రపరచుకోవడానికి నీళ్లు లేక అల్లాడుతున్న తండా జనాలు. పట్టించుకోని మండల అధికారులు, స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శి. పలుమార్లు మొరపెట్టుకున్న తండకు నీళ్లు రాలేదని విన్నవించుకున్న, పట్టించుకునే నాథుడే కరువయ్యారు. మిషన్ భగీరథ నీళ్లు రాలేదని గ్రామపంచాయతీ కార్యదర్శి నీ, గ్రామానికి నీళ్లు లేక ఇబ్బంది పడుతున్న తండా వాసులకు త్రాగడానికి నీళ్ల సౌకర్యాన్ని కల్పించాల్సిందిగా మిడ్జిల్ మండల కేంద్రంలో ప్రజావాణి కార్యక్రమంలో మర్ల తండవాసులు ఎంపీడీవోకి , ప్రజావాణి అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది.


## విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో

పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

**మహబూబ్‌నగర్ జిల్లా :**
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్

**గద్వాల జిల్లా :**
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ

**నారాయణపేట జిల్లా :** ఊట్కూర్, మరికల్, ధన్వాడ, మద్దూర్

**వనపర్తి జిల్లా :** వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం

**నాగర్‌కర్నూల్ జిల్లా :**
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

**8008622757**